# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 11, ఏప్రిల్ 2023 | 16 పేజీలు








2లో...

## ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

యాదాద్రిభువనగిరి (ప్రతినిధి),ఏప్రిల్ 10 ప్రభాతవార్త: బడిబాట కార్యక్రమం ద్వారా 5సంవత్సరములు పైబడిన పిల్లలను

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 37





# ప్రభుత్వ ఉద్యోగం.. ప్రయివేట్ వైద్యం

**జోరుగా ప్రభుత్వ వైద్యుల ప్రయివేటు ఆస్పత్రుల నిర్వహణ**

**పట్టించుకోని వైద్యఆరోగ్య శాఖ అధికారులు**

**ప్రభాతవార్త-నల్లగొండ :** వైద్యోనారాయణ హరి అన్న పదాన్ని వైద్యులు పూర్తిగా మార్చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలకు గ్యారంటీ లేదన్న విధంగా వైద్యులు వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు ప్రాక్టీస్ పెట్టి ప్రభుత్వ వైద్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పేదరోగుల ప్రాణాలకు భరోసా లేకుండా పోతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రైవేటు ప్రాక్టీస్ పెట్టిన ప్రభుత్వ వైద్యుల వ్యాపారం జోరుగా సాగుతుంది. తన క్లినిక్‌కు వస్తేనే రోగం నయమవుతుందని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో కొందరు పేదలు వారి ఆస్పత్రులకు వెళ్లక తప్పడం లేదు. ప్రైవేటు ప్రాక్టీస్ పేరుతో పేదల నుంచి వేలల్లో గుంజుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాత్రం విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు.

2 లో..

నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ వైద్యులు సేవా దృక్పథాన్ని వదిలేసి వ్యాపార దృక్పథాన్ని ఎంచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వైద్యుల ధన దాహానికి, నిర్లక్ష్యానికి రోగులు సమిధలవుతున్నారు.

**జోరుగా సాగుతున్న ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ...**

ప్రభుత్వ ఆస్పత్రులోల వైద్యం అందిస్తున్న వైద్యులు లక్షల్లో వేతనాలు తీసుకుంటున్నారు. కేవలం ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు అవసరాలను బట్టి మాత్రమే వైద్య సేవలందిస్తున్నారు. అయితే తమ ప్రైవేటు క్లినిక్‌లకు మాత్రం ఎప్పుడూ అందుబాటులో ఉండి నిరంతరంగా సేవలందిస్తున్నారు.



2 లో..

# గొర్రెల పంపిణీకి.. సన్నాహాలు

**పెంచిన రాయితీ, యూనిట్ విలువ**

**కొనసాగుతున్న అవగాహన సదస్సులు**





నడిగూడెం, ప్రభాతవార్త

కొంత కాలంగా రెండవ విడత గొర్రెల పంపిణీకై గొల్ల, కురుమలు ఎదురు చూస్తున్నారు. మొదటి విడత సబ్సిడీపై గొర్రెల పంపిణీ చేసిన అనంతరం రెండవ విడత పంపిణీకి జాప్యం జరిగింది. కరోనా కారణ ంగా ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది. ఎట్టకేలకు రెండవ విడత గొర్రెల పంపిణీకి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గొల్ల, కురుమల వర్గాల వారు తమ సాంప్రదాయ వృత్తులలో సాధికారత సాధించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను



16లో...

## పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు భరోసా

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించి మాట్లాడిన ఎస్‌పి కె.అపూర్వరావు



16లో...

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సులభం

**ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**

## కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలు

నల్లగొండ జిల్లాలో భౌతిక, జీవశాస్త్రం పరీక్షకు 64 మంది గైర్హాజరు



4లో...

## ప్రభుత్వ ఉద్యోగం ప్రైవేటు వైద్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయిపట్టుకుంటే రూ.100నుంచి రూ.150 వసూలు చేస్తున్నారు. మందులు తమ మెడికల్‌లోనూ కొనుగోలు చేయిస్తున్నారు. తమ ల్యాబ్‌లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు. చివరకు ఆపరేషన్లు, ఇతర అవసరాలను కూడా తమ ఆస ్పత్రుల్లోనూ నిర్వహించి సొమ్ముచేసుకుంటున్నారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో గైనకాలజిస్టులు, మరికొందరు వైద్యులు తమ ప్రైవేటు ఆస్పత్రుల్లో పరీక్షలు చేసి డబ్బులు తీసుకుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి శస్త్రచికిత్సలు, ప్రసవాలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి.

**కొరవడిన జిల్లా వైద్యాధికారుల నిఘా....**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలనీ..రోగులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా ప్రభుత్వ వైద్యులు తీరు మారడం లేదు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వైద్యులు విచ్చలవిడిగా డబ్బు సంపాదనపై దృష్టిపెట్టి ప్రభుత్వ ఆస్ప త్రుల్లో ఉండాల్సిన సమయంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈపరిస్థితి ప్రజలకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైదు ్యలు నిర్వహిస్తున్న క్లినిల్‌లపై ప్రభుత్వం నిఘా పెట్టకపోవడందో వారి విచ్చలవిడితనానికి అంతేలేకుండా పోయింది. ఇప ్పటికైనా జిల్లా వైద్యాధికారులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గొర్రెల పంపిణీకి సన్నాహాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

బలోపేతం అవుతుందనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెలు, మేకలు, అభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. మొదటి విడత 2017లో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలు ఉండగా 75 శాతం సబ్సిడీపై లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. యూనిట్ విలువలో రూ. 93 వేలు ప్రభుత్వం భరించగా రూ. 32 వేలు గొర్రెల కాపరులు తమ వాటాగా డిడిలు తీసి ప్రభుత్వానికి చెల్లించారు. 18 స ంవత్సరాలు నిండిన వారు ఈ పథకం కింద గొర్రెలను పొ ందేందుకు అర్హులు. ఈ క్రమంలో మొదటి విడతగా 2017 - 18 సంవత్సరంలో సబ్సిడీపై గొర్రెల యూనిట్‌లను గొల్ల, కురుమలు తీసుకున్నారు. ఆ తరువాత 2019లో కరోనా విస్తృతంగా వా ్యపించడంతో కొంత కాలం పాటు పథకం అమలును నిలిపివేశారు. గత మూడు, నాలుగేళ్లుగా గొల్ల, కురుమలు, పలు రాజకీయ పక్షాల నాయకులు గొర్రెలను పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే రెండవ విడత గొర్రెల పంపిణీకి గాను పలుచోట్ల అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ అధికారులతో చర్చించి గొర్రెల పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పరిస్థితుల దృష్ట్యా రెండవ విడతలో గొర్రెల పంపిణీకి ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్ విలువ పెంపుతో పాటు రాయితీని కూడా ప్రభుత్వం పెంచింది. దీంతో లబ్ధిదారులపై భారం పడనుంది. రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 175 లక్షలకు పెంచింది. లబ్ధిదారుడి వాటా 25 శాతం.

రూ. 43,750 డిడి తీసి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రూ. 1,31,250 ప్రభుత ్వమే భరిస్తుంది. ఈ క్రమంలో గొల్ల, కురుమలపై వారి వాటా శాతం పెరగడంతో భారమవుతుందంటున్నారు. మొదటి విడతలో అమలు చేసిన యూనిట్‌ల విలువను రెండవ విడతలో సైతం అమలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేసి గొల్ల, కురుమలకు పంపిణీ చేయాలని ఒక వైపు ప్రభుత్వం మరో వైపు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందుకు సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉందని పలువురు పశు వైద్యాధికారులు అంటున్నారు. సూర్యాపేట జిల్లాలో రెండవ విడతలో 18,019 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు అధికారులు పేరొ ్కంటున్నారు. వీరిలో ఇప్పటి వరకు 9 మందికి మాత్రమే యూనిట్‌లు పంపిణీ చేశారు. మిగిలిన 18,010 మందికి సాధ్యమైనంత తొందరలో గొర్రెల పంపిణీకి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా రెండవ విడత గొర్రెల పంపిణీకి గ్రామాల్లో మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఎంత మంది గొల్ల, కురుమలు తమ వాటాగా డిడిలు తీశారు, వారి వివరాలను గ్రామాల్లో పరిశీలించి నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఆ తరువాత అర్హులైన వారందరికీ గొర్రెలను పంపిణీ చేయనున్నారు. ఇదిలా ఉండగా ప్రమాదవశాత్తు గొర్రె చనిపోతే ప్రభుత్వం భీమా సౌకర్యం కూడా కల్పించింది. ఒక్కొక్క గొర్రెకు రూ. 5 వేలు భీమా కింద నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమ అవుతుంది. పొట్టేలుకు భీమా కింద రూ. 7 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానుంది. గొర్రెలు, పొటేళ్లకు కావాల్సిన మేత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం రాయితీని కల్పిస్తుంది. అనారోగ్యం పాలైన గొర్రెలకు ప్రభుత్వం చికిత్స కూడా అందిస్తుంది. మొదటి విడతలో ఒక్క యూనిట్‌కు 20 ఆడగొర్రెలు, ఒక పొటేలు పంపిణీ చేశారు. రెండవ విడతలో కూడా అదే పద్ధతిని అనుసరించే అవకాశాలు ఉన్నాయి. ముందుగా అవగాహన సదస్సులు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను సేకరిస్తున్న నేపథ్యంలో సాధ్యమైనంత తొందరలో గొర్రెల పంపిణీ జరుగుతుందని గొల్ల, కురుమలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి విద్యార్థీ ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

వందశాతం బడులలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కాన్ఫరెన్సు హాల్‌లో విద్యాశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులతో 2023,24విద్యా సంవత్సరానికి సంబంధించి బడిబాట కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించబడింది.ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమంపై పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో పాఠశాలలు ప్రారంభం అయ్యేటపుడు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ఇప్పుడే మొదలు పెట్టాలని,ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ, ఐసిడిఎస్ సిబ్బంది సహకారంతో 5సంవత్సరములు పైబడినపిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని 5వ తరగతి పూర్తిచేసిన వారిని 6లో, ప్రాథమికోన్నత పాఠశాలలో 7,8 తరగతులు పూర్తి చేసిన వారిని హైస్కూళ్లలో చేర్చడంలో శ్రద్ధ తీసుకోవాలని,బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజు హాజరుశాతంపై శ్రద్ధ కనబరచాలని, గ్రాడ్యుయేషన్ సెరెమెనీ, క్రాఫ్ట్‌మేళా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రీడింగ్ కార్నర్ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, స్కూలు ఎడ్యుకేషన్ అయ్యాక విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరేవిధంగా అధికారులు శ్రద్ధ కనబరచాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వెనుకబడినతరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, మహిళా,శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి,ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి,లేబర్ ఆఫీసర్ సయ్యద్ వాయిజుద్దీన్, మున్సిపల్ కమీషనర్లు నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలరక్షక అధికారి సైదులు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజిఎంలో
# అరకొర వసతులు

### కానరాని సీనియర్ వైద్య నిపుణులు
### ఎంజీఎను సందర్శించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ఉత్తర తెలంగాణ ప్రజలకు పెద్ద ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రిటైర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి సోమవారం ఆకస్మికంగా ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రిక విలేకరుల సావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుకే పేదల పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అరకొర వసతులు, సీనియర్ వైద్య నిపుణులే కానరాకుండా ఆస్పత్రిలోని రోగులకు జూనియర్ డాక్టర్లచే వైద్యం అందిస్తున్నారని రోగులపై సీనియర్ వైద్యులు పర్యవేక్షణ లేకపోవడం, ఎమ్మారై వంటి వసతులు ఇంత పెద్ద ఎంజీఎం ఆస్పత్రిలో లేకపోవడం వీటిని గురించి వైద్య ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వల్ల కొన్ని దురదృష్ట సంఘటన జరుగుతున్నాయని ఏండ్లు గడిచిన ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి మారడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంజీఎం ఆస్పతిలోని ఐసీయు, ఆర్ఐసీయూ, ఇతర ముఖ్య విభాగంలో ఉండవలిసిన సంబంధిత సీనియర్ వైద్య నిపుణులు అందుబాటులో ఎందుకు లేరని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. పేద ప్రజల ప్రాణాలు నిలపెట్టవలసిన ఎంతో చరిత్ర కలిగిన ఎంజీఎం ఆసుపత్రిని గాలికి వదిలేసారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పేదల ఆసుపత్రి అయిన ఎంజీఎం ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలచే వసతులు కల్పించాలని అంతేకాకుండా ముఖ్యంగా సంబంధిత మంత్రి, వైద్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎంతైనా అవసరమని ఆయన పేర్కొన్నారు.

## పోలీసుల ప్రతిష్టకు భంగం కలిగించే అవాస్తవాలను నమ్మవద్దు

### -జిల్లా పోలీస్ అధికారిణి అపూర్వరావు

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, అ సాంఘీక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి తమ వృత్తి ధర్మాన్ని నిజాయితీ నిర్వహిస్తున్న పోలీసులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవాస్తవ కథనాలను ప్రచురించవద్దని జిల్లా పోలీస్ అధికారిణి అపూర్వరావు కోరారు. మిర్యాలగూడ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ఒక పోలీసుని ఉద్దేశించి రాజు చెయ్యి వేస్తే..మిర్యాలగూడ సబ్ డివిజన్‌లో చక్రం తిప్పిన కానిస్టేబుల్ అనే శీర్షికను ఒక దినపత్రికలో వచ్చిన కథనానికి అమె స్పందిస్తూ.అలాంటి కథనాలు నిరాధారమైనవి, అవాస్తవామని ఖండిస్తూ, ఇటీవల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ అడిటోరియంలో సిబ్బంది, అధికారుల సమక్షంలో పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు అమె తెలిపారు. అధారాలు లేక లేకుండా బదిలీలలో వసూళ్ల పర్వం కొనసాగిందంటూ నిరాధారమైన వార్తలను ప్రచురించవద్దన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించే మీడియా మిత్రులు సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలన్నారు. వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను పణంగా పెట్టి శాంతి భద్రల పరిరక్షణ, సంఘ వ్యతిరేక, అసాంఘీక శక్తులపై చట్టపరంగా పోరాడుతున్న నిజాయితీ గల పోలీసుల్ని వారి మనోభావాలు దెబ్బతినకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లాకలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన గ్రీవెన్స్ ధరకాస్తులను అధికారులు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలసి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలోని సిగ్నల్‌కాలనీకి చెందిన జి.ఉమ కాలనీలోని బస్తీ దవాఖానలో బతుకుదెరువు కోసం హెల్పర్‌పోస్టు ఇప్పించి సహాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన మల్లం రాములు సర్వే నెంబర్.287ఎ లోని మా భూమిని మున్సిపాలిటీ వారు ఆక్రమించి షెడ్డు, స్థంభాలు పాతారని వాటిని తీసివేసి తమ భూమిని తమకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామంలో లూనావత్ తండాకు చెందిన లూనావత్ యాకుబ్ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తనకు తెలియకుండా అన్యాయంగా ఇతర వ్యక్తులు పట్టా చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలతో లబ్ధిపొందుతున్నారని తిరిగి తన పేరుపై పట్టా చేయించాగలరని కోరారు. అనంతరం అధికారులు తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తంగా 78ధరఖాస్తులు అందాయని వాటి పరిష్కారం కొరకు సంబందిత అధికారులకు ఆదేశించినట్లు పెర్కొన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రసాబసాగా జిల్లాపరిషత్ సమావేశం

### అభివృద్ధి నిధులపై ప్రశ్నించిన జెడ్పిటీసీలు

**మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సోమవారం జరిగిన జిల్లాపరిషత్ సమావేశం రసాబసాగా సాగింది. జెడ్పిటీసీలకు, అధికారులకు మధ్య జరిగిన వాగ్వివాదంతో కొంతమేర ఉద్విగ్న వాతావరణం చోటుచేసుకొంది. కొంతమంది జెడ్పిటిసిలు జిల్లాపరిషత్‌లో అసలు ఏం జరుగుతుంది.. తమకు నిదులు ఎందుకు కేటాయించట్లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలుకావట్లేదని ఆరోపించారు. సభకు ఎలాంటి హామిలు ఇస్తారో ఇచ్చి సభను నడుపాలని కోరారు. నిధులు పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ ఆంగోతు బిందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలు, మండలపరిషత్ కార్యాలయాలు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు మాట్లాడుతూ.. జెడ్పిటిసిలకు, ఎంపిటిసిలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రాగానే విడుదల చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామపంచాయతీలలో అన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్, జెడ్పీసీఈవో రమాదేవి పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

*కోదాడ రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా సస్యశ్యామలంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని అనడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనిమిదేళ్ల పాలనే నిదర్శనమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమ వారం పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కవి, నంది అవార్డు గ్రహీత మనోహర్ చిమ్మని రచించిన కెసిఆర్(ద ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్) ఎనిమిదేళ్ల పాలనలో 80 ఏళ్ల అభివృద్ధి, ముఖ్యమంత్రిగా కెసిఆర్ సాధించిన విజయాలు, ప్రధానమంత్రిగా కెసిఆర్‌కు ఉన్నటువంటి అర్హతలు 212 పేజిల శీర్షికలతో రచించిన పుస్తకాన్ని తెరాస సోషల్ మీడియా విభాగం నాయకులు ముక్క పృధ్వీకుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం కెసిఆర్ దార్శనిక దృష్టికి ప్రతీకగా ప్రగతి పుస్తకాన్ని ముద్రించిన మనోహర్ చిమ్మనిని ఈ సందర్భంగా వారు అభినందించారు. కెసిఆర్ ఎనిమిదేళ్ల కృషికి అక్షర దృశ్య రూపంగా ఈ పుస్తకం నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్తిబాబు, మామిడి రామారావు, బెలిదె భరత్, ఉప్పల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*మునగాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు మండల విద్యా శాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను సోమవారం జరిగిన భౌతిక, జీవశాస్త్ర పరీక్షకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## జానపద కళాకారిణి మాతంగి శైలజకు ఘన సత్కారం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో దేశవ్యాప్తంగా 1450 మంది కళాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబర్చగా అందరిలోనూ కోదాడకు చెందిన మాతంగి శైలజ జానపద పాటలు పాడి అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను మాతంగి శైలజను సంస్థ అంతర్జాతీయ చైర్మన్ కత్తికొండ ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం, షీల్డ్, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా శైలజ పాటలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల కోదాడకు చెందిన పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

*నడిగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సదస్సు జరుగుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీసి, కోఆప్షన్ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. రెండవ విడత గొర్రెల పంపిణీ విషయమై చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మునగాల, నడిగూడెం, మోతె మండలాలకు చెందిన 206 మంది లబ్దిదారులకు రూ. 96.67 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును భాదితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం భాదిత కుటుంబాలకు సీఎం కెసిఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమం విష



యంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న భాదితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారు కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయంగా అందజేస్తుందని తెలి పారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆద ర్శంగా నిలుస్తుందన్నారు. సీఎం అందజేస్తున్న సహాయాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

*మునగాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో రేపాల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, హెల్త్ సూపర్‌వైజర్ వినోదలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక ్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ వినోద మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో 130 మందికి కంటి పరీక్షలు చేశామని, ఎక్కువ మంది దగ్గరి చూపు సమస్యతో భాదపడుతున్నారని తెలిపారు. 46 మందికి రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేశామని, 37 మందిని ఆపరేషన్‌ల కొరకు గుర్తించామన్నారు. 14 మందికి కళ్లద్దాలు ఆర్డర్ పెట్టామని తెలిపారు. గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన వారు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేయించుకుని అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. కంటి సమస్యలు రాకుండా ఉండాలంటే సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలని, టివిని కనీసం ఏడు అడుగుల దూరం నుండి



వీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ, పంచాయితీ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు నాగమణి, మౌనిక, సైదులు, కంటి వెలుగు ప్రోగ్రాం మేనేజర్ లింగం రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఎఎన్ఎం సుచరిత, మమత, నర్సమ్మ, లలిత, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు పట్టణంలో ప్రశాంతంగా జరుగుతున్నట్లు కోదాడ డివిజనల్ విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ పేర్కొనా న్నరు. పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం జరిగిన భౌతిక, జీవశాస్త్రం పరీక్షకు గాను 2194 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2187 మంది హాజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. సిసి రెడ్డి విద్యానిలయం పరీక్షా కేంద్రంలో ఒకరు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకరు, కట్టా శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఒకరు, తేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ముగ్గురు, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఐదవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## అందని మిషన్ భగీరథ నీరు

*నడిగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

మండలంలోని కరివిరాల గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీకి మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయితీ నల్లా కనెక్షన్‌లు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీకి ఇవ్వకపోవడంతో మిషన్ భగీరథ నీటిపై ఆధారపడాల్సి న పరిస్థితి నెలకొంది. గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులు నిరుపయోగంగా ఉండడంతో ప్రయోజనం లేకుండా పోతుందని ప్రజలు అంటున్నారు. గత 15 రోజులుగా ట్యాంకుల నుండి నీటి సరఫరా నిలిచిపోయింది. పలు చోట్ల పైప్‌లైన్‌ల లీకేజి కారణంగా మిషన్ భగీరథ ట్యాంకు నిండకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం కావడంతో తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుంది. కరివిరాల ఆయకట్టు లేని గ్రామం. బోర్లు, బావుల్లో భూగర్భ నీటి మట్టం తగ్గింది. దీంతో ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిపై ఆధారపడాల్సి న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ నీటి సరఫరాకు చర్యలు తీసుకుని ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



ఈ నెల 16న కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంపటి మధుసూదన్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డులో గడప గడపకు విస్తృతంగా తిరుగుతూ మహిళలతో బొట్టుపెట్టి మరీ ఆత్మీయ సమ్మేళనానికి రావాలంటూ ఆహ్వానించారు. దేశంలో ఎక్కడా లేనంతగా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. వార్డు నుండి ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వార్డు అధ్యక్షుడు ధీకొండ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*అనంతగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల పరిధిలోని త్రిపురవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో సోమవారం జరిగిన భౌతిక, జీవశాస్త్రం పరీక్షకు 109 మంది విద్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి




నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) రైతాంగ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై అఖిలపక్షాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు రైతులు అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని కొనుగోలు కేంద్రాల్లో, కల్లాల్లో ధాన్యం నిలువలతో నీటి పాలవుతూ నష్టపోతుంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను తెరవకుండా వారిని మరింత ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం కెసిఆర్ రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి దాకా అమలు చేయలేదన్నారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు రూ. 10 వేలు పరిహారం ప్రకటించి జాప్యం చేస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటూ రైతులను మోసగిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవకుండా రాజకీయం చేయడం తగదన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నేత పన్నాల గోపాల్‌రెడ్డి, టిడిపి ఇంచార్జి ఎల్‌వి యాదవ్, వివిధ పార్టీల నాయకులు పర్వతాలు, దుడుకు లక్ష్మీనారాయణ, జడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, వైస్ ఎంపిపి జిల్లేపల్లి పరమేష్, ఆదిమల్ల శంకర్, ఎంపిపి సుమన్, ఇబ్రహీం, బొంత వెంకటయ్య, జుకూరు రమేష్, బద్దం సుధీర్, అల్లి సుభాష్, జాన్‌రెడ్డి, సూరెడ్డి సరస్వతి, వెంకటరెడ్డి, చింతగిరి చైతన్య, పనస శంకర్, చింతపల్లి

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజితో ఆందోళనలో నిరుద్యోగులు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) ఏళ్ల తరబడి ప్రిపేరైన నిరుద్యోగులు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజితో ఆందోళనలో ఉన్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. పేపర్ లీకేజిని నిరసిస్తూ మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి నిరుద్యోగ మహాదీక్ష పోస్టర్‌ను సోమవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలన్నీ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి వల్ల ఆవిరైపోయాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు సంబంధించిన పరీక్షల నిర్వహణ పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను తొలగించి విచారించాలన్నారు. ఇప్పటికే ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మళ్లీ పేపర్ లీకేజి వలన అనేక మంది ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం పరీక్ష నిర్వహించే వరకు నిరుద్యోగులకు నెలకు రూ. 20 వేలు ప్రిపరేషన్ కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, శివ, రాజు, కుమార్, నరేష్, కార్తీక్, రాము, యాదగిరి, భరత్, ప్రసాద్, చరణ్, శ్రీకాంత్, పవన్, మల్లేష్, వినీత్, శంకర్, రఘు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

### భౌతిక, జీవశాస్త్రం పరీక్షకు 64 మంది గైర్హాజరు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. సోమవారం జరిగిన భౌతిక, జీవశాస్త్రం పరీక్షకు 19326 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19262 మంది విద్యార్థులు హాజరయ్యారు. 19196 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19146 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీకి 130 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 116 మంది హాజరయ్యారు. మొత్తం 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్‌లో 50 మంది విద్యార్థులు సప్లిమెంటరీలో 14 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావులు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు.

## రంజాన్ పండుగకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) రంజాన్ పండుగకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఈద్గాను సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మూడు ఈద్గాలు ఉన్నాయని, అక్కడ కావాల్సిన శానిటేషన్, త్రాగునీరు, భవనాలకు రంగులు వేయించడం పూర్తి చేయిస్తామని, ఈద్గా లోపల రోడ్డును కూడా పండుగలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కంటి వెలుగు శిబిరం తనిఖీ:** పట్టణంలోని 28వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరీక్షలు చేస్తున్న విధానాన్ని మున్సిపల్ కమీషనర్ పరిశీలించారు. అనంతరం భాస్కర్ టాకీస్ చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ నర్సింహారెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ముర్తుజా, శంకర్, జేపీవో ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఏ మెంబర్ జన్మదిన వేడుకలు



ఆలేరు, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త): ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్‌లో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, జింకల రామకృష్ణ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, యూత్ పట్టణ సెక్రటరీ జనరల్ ఎస్‌కే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్ బహదూర్ పేట రాక

ఆలేరు, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త): ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో దొంతుల రాములు ఇంటి దగ్గర నుండి స్మశాన వాటిక వరకు 96 లక్షల రూపాయలతో మురికి కాల్వను శంకుస్థాపన ప్రారంభోత్సవమునకు ముఖ్యఅతిథి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరవుతారని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## 11వ రోజు కొనసాగుతున్న దీక్ష



ఆలేరు, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త): ఆలేరు రైల్వే అండర్‌పాస్ అసంపూర్తి నిర్మాణ సాధనకై బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 11వ రోజు చేపట్టారు. మంగళవారం దీక్షలో బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పనా, మహిళా పట్టణ అధ్యక్షులు చింతకింది కీర్తన, జిల్లా కోశాధికారి కుమ్మరిల్ల లక్ష్మీ, మండల అధ్యక్షులు గందమాల రమాదేవి, ఉపాధ్యక్షులు బాబూజీ విజయలక్ష్మీ, లకు దీక్షలో పాల్గొన్న అండర్‌పాస్ సాధన కోఆర్డినేటర్ బందెల సుభాష్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ పూలమాల వేసి దీక్షకు స్వాగతం పలికారు. కల్పన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శారదా, భవిత, లక్ష్మీ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి: తహశీల్దార్



తుంగతుర్తి, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త): రైతులకు ఇబ్బంది కలగకుండా యాసంగి ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ రాంప్రసాద్ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో మార్కెటింగ్, ఐకేపీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో మొత్తం 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అందులో 18 ఐకేపీ కేంద్రాలు, 3 ఎఫ్ఎస్‌ఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సెంటర్లలో మౌలిక వసతులు కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐకేపీ ఏపీఎం నర్సయ్య, సీసీ ఇద్దయ్య, ఐకేపీ వీబీకేలు, మార్కెటింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**అర్వపల్లి, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు కోరారు. సోమవారం సూర్యా నాయక్ తండాలో కంటి వెలుగును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లునావత్ స్వామి రవీందర్‌నాయక్, బిక్కు నాయక్, సుజాత సంజీవనాయక్, సుజాత సోమ్ము, రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్‌నాయక్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షలో పలువురు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా సహ అధ్యక్షులు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా సుధాకర్, గోనారెడ్డి, గాయం నారాయణరెడ్డి, శ్రీశైలం, యుగంధర్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, కార్యదర్శులు నారాయణరెడ్డి, హుస్సేన్, సంయుక్త కార్యదర్శులు సంతోష్‌రెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, మందడి శంకర్‌రెడి , గోనారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో



నిడమనూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి మండలంలోని మూడు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, మండల విద్యాధికారి బాలు, ఎఎస్ఐ కోడిరెక్క జోజి, కడతాల శ్రీనివాస్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

నాంపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నూతన తహసీల్దార్‌గా అంబటి ఆంజనేయులు సోమవారం ఉద్యోగ భాద్యతలు స్వీకరించారు. ఆయన పెద్దఅడిశర్లపల్లి మండలం నుండి నాంపల్లి కి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ చిలుకూరి లాల్ బహదూర్ బదిలీపై పెద్దఅడిశర్లపల్లి మండలానికి వెళ్లారు. ఆంజనేయులుకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## యాదవులకు నగదు బదిలీ అమలు చేయండి

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

గొల్ల కురుమల అందరికి రెండవ విడత నగదు బదిలీ వెంటనే అమలు చేయాలని జిఎంపిఎస్ ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్ కళ్యాణ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ రెండవ విడత గొల్ల కురుమలకు ఇచ్చే నగదు లక్ష 20 వేల రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో డిడి రూపేనా కట్టే డబ్బులు 43,250 రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారునికి ఇచ్చే గొర్ల 20 శాల్తీలు, ఒక పొట్టేలు మొత్తం 21 గొర్రెలను కాసుకుంటే లబ్ధిదారునికి ఉపాధి గడవక కుటుంబం వీధిన పడే అవకాశం ఉందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి గొల్ల కురుమలకు 5 లక్షల రూపాయలు అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం డబ్బులు ఇచ్చినట్లయితే నచ్చిన గొర్రెను కొనుక్కోని ఉపాధి పొందుతామని తెలిపారు. దళిత బంధు పేరుతో దళిత కుటుంబాలకు 10 లక్షలు ఇస్తే నచ్చిన వ్యాపారం చేసుకోవచ్చునని ఉండగా గొల్ల కురుమలకు మాత్రం లక్ష 20 వేలు అని డిమాండ్ పెడుతూ గొర్రెలు కాచుకోని బతుకుమని చెప్పుతుందన్నారు. నగదు మొత్తం ఒకటేసారి అకౌంట్‌లో జమ చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, అంజయ్య, మల్లేష్, నర్సయ్య, బయ్యాలు, వెంకటయ్య, మల్లయ్య, సోమనర్సయ్య పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించి మాట్లాడిన ఎస్‌పి



ప్రభాతవార్త-నల్లగొండ

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 35మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు, ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేశాడని, ఫైనాన్స్ సమస్యలపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువచేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతదలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితులయొక్క ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్ష చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు బుద్ధవనం సందర్శించనున్న కంబోడియా బౌద్ధభిక్షువు



నాగార్జునసాగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

నాగార్జుసాగర్‌లోని బుద్ధవనాన్ని మంగళవారం నాడు సంబుద్ద గ్లోబల్ ఫౌండేషన్, క్రెటియా పగోడా బౌద్ధ విహారానికి చెందిన కంబోడియా బౌద్ద భిక్షువు హర్షవర్ధన్ సందర్శించనున్నారని బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ య్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు హైద్రాబాద్‌లోని బుద్ధవనం ప్రధాన కార్యాలయాన్ని కంబోడియా బౌద్ద భిక్షువు హర్షవర్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనం కన్సల్టెంట్ బౌద్ద విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వ్రాసినటు వంటి బుద్దిస్ట్ అర్కియాలజీ ఇన్ తెలంగాణ పుస్తకాన్ని బహుకరించారు. బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనం గురించి కంబోడియా బౌద్ద భిక్షువు హర్షవర్ధన్‌కు వివరించారు. వీరితో పాటు కెకెరాజా తదితరులు ఉన్నారు.

## సహపంక్తి భోజనాలు



పెద్దవూర, మార్చి 10 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గల పెద్దవూర మండలంలో బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు చెన్నం గంగ ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 69గల సంగారం గ్రామంలోని ఎస్సీ మహిళ జయమ్మ ఇంట్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఏరుకొండ నరసింహ, మండల మోర్చా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ, సంగారం బూత్ అధ్యక్షులు ఏరుకొండ తిరుపతయ్య, మహిళా మోర్చ కార్యదర్శి కటికర్ల స్వాతి, మాతంగి నాగమ్మ, వెంకటమ్మ, చిట్టిమల్ల కలమ్మ, చిట్టిమల్ల వెంకటమ్మ, స్వప్న, విజయ, పార్వతి, అలివేలు, యాదమ్మ, మౌనిక, శారద, పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, ఎంపీడీవో లాజర్‌లు తెలిపారు. ఈ సమావేశానికి మండలాధికారులు, వివిధ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరు కావాలని కోరారు.

## ఆర్థిక సాయం చేసిన మున్సిపల్ చైర్మన్



చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన మంచాల ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సిలివేరు శేఖర్, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, జయ్యారపు శివ, చిత్రగంటి ప్రవీణ్, గండమల్ల శంకర్, మంచాల గణేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా శివ యాదవ్

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి కార్యక్రమాల రాష్ట్ర కన్వీనర్‌గా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలానికి చెందిన దూదిమెట్ల శివ యాదవ్‌ను నియమించారు. ఈ సందర్బంగా శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి గంగుల కమలాకర్, కెసిఆర్, కెటిఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కన్వీనర్‌గా తన పేరు సిఫారసు చేసిన బిసి కమీషనర్ నెంబర్ కిషోర్‌గౌడ్, కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పూలే జయంతి ఉత్సవాల్లో ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఈ సందర్బంగా కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



చిట్యాల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి. లాజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలతో, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరు కావాలని కోరారు. ప్రజా సమస్యలపై చర్చించే కార్యక్రమానికి గైర్హాజరు కావద్దని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరు రావాలని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శివం గార్డెన్స్‌లో ఈ నెల 12న మండలంలోని సుంకెనపల్లి, గుండ్రాంపల్లి, ఏపూరు, పేరేపల్లి, బొంగోనిచెర్వు, వెలిమినేడు, పిట్టంపల్లి, పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభాకర్‌గౌడ్‌లు సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి నకిరేకల్ ఎమెమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## కోక్య నాయక్ తండాలో సిసి రోడ్ల నిర్మాణం

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

కోక్య నాయక్ తండా గ్రాయపంచాయతీ పరిధిలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 5 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ ధారావత్ హైమావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారావత్ రంగమ్మ, కార్యదర్శి ఉదయ్‌కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లమ్మ కుటుంబానికి కరుణాకర్‌రెడ్డి భరోసా

**వేములపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



మండలంలోని మొల్కపట్నం గ్రామపంచాయితీకి చెందిన కారింగుల వల్లమ్మ గత కొద్దిరోజులుగా పక్షవాతంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మొల్కపట్నం గ్రామ పంచాయితీ సర్పంచ్, వేములపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర రెడ్డి వల్లమ్మను పరామర్శించారు. అనంతరం తక్షణ సహాయంగా రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడవద్దని అన్నివిధాల అండగా ఉండి మెరుగైన వైద్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పందుల సైదులు, బొమ్మగాని శ్రీనయ్య, కానుగు రాములు, బొమ్మగాని నాగరాజు, పుట్ట శ్రీను, కారింగుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ఆత్మకూర్(ఎం),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



మండలంలోని పల్లెపహాడ్‌కు చెందిన బత్తిని విక్రమ్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బిజెపి రాష్ట్రనాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ రూ.5వేల ఆర్థిక సహాయం విక్రమ్‌గౌడ్ కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తపల్లి గోవర్ధన్, గజరాజు కాశీనాథ్ బూడిద నర్సింహ, అలెశెట్టి వెంకటేశ్,సత్తయ్య, కాలె సురేష్, సుంకరి సందీప్ తదితరుల ఉన్నారు.

## 12న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభం

**ఆత్మకూర్(ఎం),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఈనెల 12న ప్రారంభించనున్నట్లు స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్,ఎంపిటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పట్టాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## కుటుంబాలను ఒకటి చేస్తున్న బలగం సినిమా

**నూతనకల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



గ్రామీణ, కుటుంబ నేపథ్యంలో వేణు ఎల్లండి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న బలగం సినిమాతో విడిపోయిన అనేక కుటుంబాలు ఒకటవుతున్నాయని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాలయం వద్ద గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించి గ్రామ ప్రజలందరికీ చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో బలగం సినిమా ద్వారా తరతరాల నుండి విడిపోతున్న కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి అనురాగాలు ఆప్యాయతలను పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనలు చూడడానికి గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి సినిమాను చూసి కుటుంబాలనుభూతులను పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దాహార్తి తీర్చని నీటితొట్లు

### పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

### మహిళా కాంగ్రెస్ నాయకురాలు పేరపాక మౌనిక

**వేములపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం గ్రామ పంచాయితీల సహకారంతో గ్రామాల్లో నిర్మాణం చేసిన నీటితొట్లు కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా వృథాగా ఉంటున్నాయని మహిళా కాంగ్రెస్ నాయకురాలు పేరపాక మౌనిక అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నీళ్లులేక నిరుపయోగంగా ఉన్న నీటితొట్లెలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో నీటివనరులు అడుగంటి పోయే పరిస్థితుల్లో పశువులకు నీరు అందించేందుకు లక్షలాది రూపాయల వ్యయంతో గ్రామంలో నీటితొట్లెల నిర్మించగా తొట్టెలో నీరునిలువ చేయకపోవడంతో మూగజీవాలను నీరుదొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేగాకుండా నీటితొట్టె నిరుపయోగంగా ఉండటంతో శిథిలావస్థకు చేరి చుట్టూ కంపచెట్లు మొలిచాయన్నారు. ఇప్పటికైనా పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటితొట్లెలో



24గంటలు నీరు నిల్వ ఉండేలా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో చెన్నబోయిన శ్రీలక్ష్మీ, మల్లెబోయిన అంజలి, గాదె రాంరెడ్డి, ఇట్టమల్ల లక్ష్మయ్య, పల్ల సుధాకర్, చెన్నబోయిన శ్రీను, ముత్యాల కృష్ణయ్య, ముత్యాల సతీస్, జంగిలి సైదులు యాదవ్, పేరపాక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు

**వేములపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టిఎస్‌పిఎస్‌సి పేపర్, పదవ తరగతి పేపర్ లీకేజ్ వ్యవహారంపై ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ఎంఎల్ఏ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడ కార్యాలయం ముట్టడికి బయలుదేరుతున్న క్రమంలో వేములపల్లి మండలానికి చెందిన ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులను వేములపల్లి ఎస్ఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్, పదవ తరగతి పేపర్ లీకేజీ వ్యవహారం పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిపొడిచారు. కెసిఆర్ నియంత పాలనలో ప్రశ్నించే



గొంతుకులను పోలీసుల సహాయంతో నొక్కివేస్తున్నారన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఆపేదేలేదన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పుట్టల జాన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బొంగర్ల హరికృష్ణ, నూకపంగ దయాకర్, సంపతి మహేస్; యూత్ కాంగ్రెస్ నాయకులు పళ్ల అశోక్, పెద్దమామ్ చంటి, పగడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు ప్రారంభించాలని సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా రైతులతో కలిసి నార్కెట్‌పల్లి-అద్దంకి రజాతీయ 2 రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం అకాల వర్షాలు వస్తే ధాన్యం రాశులను తడవకుండా ఉంచుకోవడానికి పట్టాలను ఇవ్వలేకపోవడం పిఎసిఎస్ అధికారుల అలసత్వానికి నిదర్శనమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి కొంచెం వెంకన్న, పుల్లెంల శ్రీకర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, నగిరి కృష్ణయ్య, రవి, పందు లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, చంద్రయ్య, పౌల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**యాదాద్రిభువనగిరి (ప్రతినిధి),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ కుమార్తె చావా ఆకృతి పుట్టినరోజు సంధర్భంగా జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద శ్రీ ఆర్కే హాస్పిటల్ పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాటసారులు ఎండ తాకిడికి ఇబ్బంది పడకుండా వారి దప్పిక తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు, సతీమణి చావా అనురాధ, డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష,చావా పృద్వీరాజ్, ఆకృతి మరియు చావా తారక్ నంద, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

**మోతె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతె మండలంలోని పలు గ్రామాలకు చెందిన 68 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సీఎం సహయనిధి కింద 25 లక్షల 15 వేల 800 రూ. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం సహయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బానోత్ దేవుల నాయక్, పిట్టల నాగేష్, ఎంపీటీసీ పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, సర్పంచుల పోరం అధ్యక్షులు పొనుగోటి నరసింహారావు, మండల యూత్ అధ్యక్షులు షేక్ జానీపాషా, మహిళా సంఘం అధ్యక్షురాలు ముల్కూరు శోభారాణి, వివిధ గ్రామాల సర్పంచులు శ్యాం లేటి కోటేష్, గుండాల గంగులు, భూక్య గాంధీ, బుక్య ఝాన్సీ, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం :డిసిసి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్




*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:* భూదాన్ పోచంపల్లి మండలంలో సోమవారం కాంగ్రెస్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో అంతమ్మ గూడెం, దోతిగూడెం, జిబ్లక్ పల్లి, కనుముక్కల, దంతూరం, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామంలో సమయమున కమిటీ సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ నియమించగా ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై దంతూరం వంక మామిడి ధర్మారెడ్డి పల్లి గ్రామాలు టిఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ మోసపూరిత మాటలతో గత తొమ్మిదేళ్లుగా ప్రజలను మభ్యపెడుతూ కాలం విమర్శించారు. ఇచ్చిన హామీలను అన్నిటిని మరిచి కుటుంబాన్ని మాత్రం బంగారమయం చేసుకున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. నియోజకవర్గంలో సమస్యల విషయంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమవుతున్నారు అని ఆయన ఆరోపించారు. వంక, మామిడి, చేరిల్ల బీటీ రోడ్డు, ఇందిరాల జంపెల్ల వాగు బ్రిడ్జి రుద్రవెల్లి జూలూరు బ్రిడ్జి హామీ ఇచ్చి 8 ఏళ్ల అవుతున్న ఇంతవరకు సమస్యలను తీర్చడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజా సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా ఐక్యతతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉపనూతల వెంకటేష్, రాఘవరెడ్డి, పట్టణ కోర్ కమిటీ అధ్యక్షులు భారత లవ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగదు బదిలీ ద్వారానే గొర్రెల పంపిణీ చేయాలి



*గుండాల ప్రభాతవార్త:* నగదు బదిలీ ద్వారానే గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ సోమవారం గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాంచందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ మాట్లాడుతూ.. ఎన్నో ఉద్యమాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించడానికి సన్నాహాలు ప్రవేశపెట్టిందని, ఈ గొర్రెల పంపిణీలో భాగంగా ఇప్పటివరకు సుమారు 4లక్షల మందికి గొర్రెలను పంపిణీ చేశామన్నారు. రెండవ విడతలో భాగంగా మిగిలిన 3,72,020 మందికి గొర్రెలు రావల్సి ఉందన్నారు. ఈ సారి దళారుల ప్రమేయం లేకుండా, అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారులకు నగదు బదిలీ చేసి, వారికి నచ్చిన చోటనే కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద అక్కడి గొల్ల కురుమల అకౌంట్లలోకి నగదు బదిలీ చేశారని గుర్తుచేశారు. అలాగే క్రిందిస్థాయి అధికారులు సొసైటీ సభ్యులందరి కుల ధృవీకరణ పత్రాలు అడుగు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్, రాష్ట్ర నాయకులు ఎక్కలదేవి కొమురయ్య, తుమ్మేటి బాలకృష్ణ, జిల్లెల పెంటయ్య, జోగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మెడ విరుపు తెగులుతో జాగ్రత్త

*మోటకొండూర్ ప్రభాతవార్త:* అకాల వర్షాలు, మబ్బులతో కూడిన వాతావరణానికి వరి చేలలో మెడ విరుపు తెగులు ఆశించి పంటల దిగుబడి తగ్గుతుందని, రైతులకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మోటకొండూర్ మండల వ్యవసాయ అధికారి సుజాత, యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్‌కుమార్, బి.రాజామధుశేఖర్‌లు తెలిపారు. సోమవారం వారు సంయుక్తంగా మండలంలోని అమ్మనబోలు, మోటకొండూర్, మటూర్, వర్టూరులలో వరి పొలాలను సందర్శించారు. వరిలో మెడ విరుపు తెగులు సోకినట్లు గమనించినట్లు తెలిపారు. ఈ తెగులు ఈనిక దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి, కంకులలోకి పోషకాలు అందకపోవడం వలన మెడలు విరిగి వ్రేలాడుతుంటాయని, గింజలు తాలు పోతాయని, ఒకవేళ గింజలు ఏర్పడినా వాటిని మర ఆడించినపుడు నూక శాతం ఎక్కువ అవుతుందని తెలిపారు. ప్రస్తుతం గింజ గట్టిపడే దశలో ఉన్న వరి పొలాల్లో నివారణ చర్యలు చేపట్టవద్దని, ఇప్పటికే తాలు కంకులు ఏర్పడ్డాయని తెగుళ్ల మందులను పిచికారీ చేయకూడదని, ఆలస్యంగా నాటు వేసిన(జనవరిలో నాటు వేసిన పొలాల్లో) వరి పొలాల్లో, ఈనిక దశలో ఉన్న వరి పొలాల్లో



వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని సూచించారు.

**-మెడ విరుపు తెగులు నివారణ చర్యలు**

ఒక ఎకరానికి 300 మిల్లీలీటర్లు ఐసో ప్రొథియోలెన్ లేదా 500 మిల్లీలీటర్ కాసుగమైసిన్ లేదా ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు + మంకోజెబ్ 500 గ్రాములు, 200 నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అబ్బుల్లా బాబు, రామచంద్రారెడ్డి, తిరుపతి, వెంకటరెడ్డి, ఎఈఓ వినీతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకుల అరెస్ట్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మాదాపూర్‌కు చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాదుకు వెళ్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కాన్వాయిని ఎన్ఎస్‌యుఐ నాయకులు అడ్డుకుంటారని సమాచారంతో సోమవారం ఉదయం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది నిఖిల్ గౌడ్, మాదాపురం గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రది సాయి, పల్లవ్ మహేష్, శివలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## రాజాపేటలో ఎస్ఎస్సీ పరీక్షా కేంద్రాల తనిఖీలు

*రాజాపేట ప్రభాతవార్త:* రాజాపేట మండలంలోని మూడు ఎస్ఎస్సీ పరీక్షా కేంద్రాలను సోమవారం పలువురు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సామాన్య పరీక్ష సందర్భంగా మొదటగా జమదగ్ని, జైపాల్‌రెడ్డి, యాదమ్మ, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, అనంతరం ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి బృందం, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ బృందం వేర్వేరుగా రాజాపేటలోని రెండు పరీక్షా కేంద్రాలను రఘునాథపురంలోని కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## రైతు హక్కుల సాధన సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కంది చంద్రకళరెడ్డి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాంచారి పేటకు చెందిన కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిని రైతు హక్కుల సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమిస్తూ, రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలుగా మంజుల రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మహిళలను ఏకం చేసి రైతు హక్కుల సాధన సమితి ద్వారా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు వరి పంట దెబ్బతిన్న రైతులను, మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

*మోత్కూరు ప్రభాతవార్త:*



ప్రతీ సోమవారం శ్రీ భవానీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు గీత పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు బీసు అంజమ్మ సత్తయ్య గౌడ(జామ చెట్లబావి) దంపతుల సౌజన్యంతో సోమవారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ దంపతులకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పట్వారి అంజయ్య, మొరిగాల రాజయ్య, ఉయ్యాల అంజయ్య, కట్టకోల నరసయ్య, మర్రి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ఎమ్మెల్సీ ఏ.వీ.ఎన్.రెడ్డి


*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం ఎమ్మెల్సీ ఏ.వీ.ఎన్.రెడ్డి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఏ.వీ.ఎన్.రెడ్డి దేవస్థాన పరిసరాలను తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. అనంతరం శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## మృతుల కుటుంబాలకు పుల్లూరి ఉపేందర్ భోజనాల ఏర్పాట్లు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో సోమవారం కాకర్ల ఐలయ్య, చెన్నూరు ఆగయ్య ఇద్దరూ మరణించగా వారి కుటుంబాలకు పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగభూషణం, అనంతలక్ష్మిల జ్ఞాపకార్థంగా వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ గుప్త సరిపోయే భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, యువకులు ఉపేందర్‌ను అభినందించారు.

# ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష

**- ఎంపిపి బాలాజీనాయక్**

అడవిదేవులపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త



దృష్టి లోపాలను సంపూర్ణంగా నివారించేందుకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిపి బాలాజీ నాయక్‌కోరారు. సోమవారం మండల పరిధిలోని మొల్కచర్ల గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలోఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జడ్పిటిసి కుర్ర సేవ్య, ఎంపిడివో మహ్మద్ షరీఫ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శ్రీనివాస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష అని, కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకు వెళుతుందని, అంధత్వం లేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగాయన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో కంటి వెలుగు పథకానికి కెసిఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లులాంటి ఎన్నో పథకాలు చేపట్టిన వందశాతం అమలు చేసింది ఒక తెలంగాణ ప్రభుత్వ మని కొనియాడారు. ఇంత గొప్ప పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. ఉపేందర్, ఎంపిటిసి కుర్ర కాంతి కృష్ణకాంత్, మండలరైతు సమన్వయ సమితి అధ్యక్షులు సూర్య నాయక్, బిఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మాజీ ఎంపిటిసి సుమన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామ్, మాజీ సర్పంచ్ ఆమటి గురవయ్య, పంచాయితీ కార్యదర్శి కళ్యాణ్, జిలకరకుంటతండా సర్పంచ్ కుర్ర పకీరా, ఉపసర్పంచ్ దైద వెంకయ్య, మండల ఉపాధ్యక్షులు వాలియానాయక్, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి ముని, కార్మికశాఖ ప్రధాన కార్యదర్శి జగన్, వార్డుమెంబర్లు పార్వతి రమేష్, రమావత్ లక్ష్మి, లస్కర్ బాజీ, ఎస్ఎంసి చైర్మన్ పీక్లానాయక్, మండల బిసిసెల్ ఉపాధ్యక్షులు వెంకటాచారి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల దీక్షకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి మద్దతు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నేరేడుచర్లలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 41వ రోజు సోమవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు ఎడవెల్లి చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పట్టాలిచ్చి డబల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఇంజమూరి పున్నయ్య, ఊట్కూరిసైదులు, ఉబ్బపల్లి సైదులు, నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, మాలా యాంబి,హుస్సేన్, తాళ్లూరి లక్ష్మయ్య, తాళ్లూరి రంగయ్య, తాళ్లూరి దుర్గమ్మ, కుమ్మరి లక్ష్మి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు ఏప్రిల్ 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వయంభు శివలింగమునకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పాలాభిషేకములు, పంచామృతాభిషేకములు, అమ్మ వారికి కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై లబ్దిదారులకు అవగాహన

అడవిదేవులపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని రైతువేదికనందు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాదవ, కురుమ, గొల్ల లబ్దిదారులకు రెండవ విడత గొర్రెల పంపిణీపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని పశువైద్యాధికారి పరుశురాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలపంపిణీ కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 275 యూనిట్లకు గతంలో గొర్రెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రెండవ విడతలో భాగంగా మిగిలిన 275 యూనిట్లను తెలంగాణ ప్రభుత్వం ఏ క్షణంలో నైనా పంపిణీ కార్యక్రమం చేపట్టవచ్చుని కావున అర్హులైన లబ్దిదారులందరు వారికి సంబంధించిన ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలు, కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా అందజేయాలని లబ్దిదారులను కోరారు. ఒకవేళ లబ్దిదారుడు ఏ కారణంచేతనైనా చనిపోతే ఆ లబ్దిదారుని మరణ ధృవీకరణపత్రం, ఆధార్‌కార్డు, నామిని, బ్యాంక్ పాస్‌బుక్ తప్పనిసరిగా వెటర్నరీ డాక్టర్‌కు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్ర సేవ్య, ఎంపిడివో షరీఫ్, ఎంఆర్ వో రఘు, మండల సర్పంచ్ ఫోరంల అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, ఎంపిటిసి పేర్ల లింగయ్య, సహాయ పశు వైద్యాధికారి రామకోటి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం సుప్రభాతసేవ, బాలభోగం, తీర్థప్రసాద గోష్టి, శ్రీరుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత వరాహ శ్రీవేణుగోపాలస్వామి, శ్రీరాజ్యలక్ష్మి నృసింహస్వామి, ఆళ్వారాదులకు స్నపనము, అష్టోత్తర శతఘటాభిషేకం. ఆరగింపు,తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. సాయంత్రం శృంగార దోలోత్సవం(పవళింపుసేవ) నిర్వహణను కీ.శే.శ్రీమాన్ ముడుంబై సీతారామానుజాచార్యుల వారి సోదర కుమారుల కుటుంబం, భక్తులు నిర్వహించారు. ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాద గోష్టి, వేదపండితులకు సనా మ్మనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిఎంపి.లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గుండు సైదులు, ధర్మకర్తల మండలి సభ్యులు బండ్ల పవన్‌కుమార్, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, ప్రార్థనబోయిన మట్టపల్లి, సురభి కుశేలు, నందిగామ అంజమ్మ, ముడుంబై శ్రీనివాసాచార్యులు, సింగరాచార్యులు, శేషాచార్యులు, అనంత చార్యులు, సప్తగిరిచార్యులు, మధుసూదనాచార్యులు, ఆలయ అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన హోమియో వైద్యాధికారి శృతి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హోమియో వైద్యాధికారిగా హైద్రాబాద్‌కు చెందిన ఆర్.శృతి పదవీ బాధ్యతలు చేపట్టారు. శృతి వైద్యాధికారిగా నియమితులైన తర్వాత మొట్టమొదటిసారిగా పోస్టింగ్ ఇవ్వడంతో పదవీ బాధ్యతలు చేపట్టి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ద్వారా అందిస్తున్న హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## తెలుగుదేశం ఇంటింటికి సభ్యత్వ నమోదు

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం సభ్యత్వ నమోదును గ్రామ టిడిపి కన్వీనర్ నందిపాటి సాగర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి విస్తృతమైన ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆదరణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకట కృష్ణ, కె.కోటయ్య, నందిపాటి పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 25వ రోజుకు చేరిన బస్వాపూర్ రిజర్వాయర్ లప్పనాయక్ తండా భూ నిర్వాసితుల దీక్ష

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండా భూ నిర్వాసితులు చేస్తున్న దీక్ష సోమవారం 25వ రోజుకు చేరుకుంది. ఈ విషయమూ భూ నిర్వాసితులు, సర్పంచ్ ధనవత్ బుజ్జిశంకర్‌నాయక్ మాట్లాడుతూ .. బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ప్యాకేజీలో ప్రభుత్వం నుండి వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి భూ నిర్వాసితులను ఆదుకునే వరకు ఈ దీక్షను కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలో ఉపసర్పంచ్ మంక్య నాయక్, భూ నిర్వాసితులు ఉన్నారు.

# ధాన్యపు కొనుగోలు కేంద్రాలను అవకతవకలు లేకుండా నిర్వహించాలి

*తహాశీల్దార్ జమీరుద్దిన్*

నూతనకల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: రభి సీజన్లో ఏర్పాటు చేయనున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి అవతవకలు జరగకుండా సజావుగా కేంద్రాలను నిర్వహించాలని తాహాశీల్దార్ జమీరుద్దీన్ ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన తూకం ప్రకారం తేమ శాతం ప్రకారం రైతుల సీరియల్ అనుసరించి కొనుగోలు వేగవంతం చేస్తూ రైతులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి



మురళిబాబు, ఏపీఎం కరుణాకర్, పీఏసీఎస్ సీఈఓ సంపేట వెంకయ్య, ఏఈఓ శ్రావణి, మౌనిక, సీసీలు, విబికేలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి హటావో...దేశ్‌కీ బచావో

## - ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*గరిడేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ఈనెల 14 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే బిజెపి హటావో దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తు సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి మే నెల 14వతేది వరకు నెలరోజుల పాటు సిపిఐ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి పాలనతో దేశానికి వాటిల్లిన ప్రమాదాన్ని ప్రజలకు తెలియచేస్తామని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కష్టంతో చెమటోడ్చి నిర్మించుకుని లాభాల్లో నడుస్తున్న రైల్వేలు, విమానయానం, ఉక్కు, బొగ్గు, ఆయిల్ కంపినీలు, నౌకాశ్రయాలుతో పాటు అన్ని ప్రభుత్వరంగ సంస్థలను చివరికి ఎల్ ఐసి సంస్థను కూడా ఆదాని, అంబానీలాంటి పెట్టుబడిదారులకు చౌకగా విక్రయించి దారాదత్తం చేస్తున్న తీరును ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. వచ్చేఎన్నికల్లో బిజెపిని ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలను కోరుతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురరం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య, ఏఐవైఎఫ్ నాయకులు ఈద మధు, మెండె లింగరాజు, కానుగు శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు కోణారెడ్డి, సైదులు, మచ్చ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే వారిని నిర్బంధించడం అప్రజాస్వామికం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 10 ప్రభాతవార్త*

విద్యార్థులు మరియు నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకునే వారిని ప్రశ్నిస్తూ తమకు న్యాయం చేయాలని ప్రశ్న పత్రాల లీకేజీ విషయంపై నిరసన తెలుపుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి చేయడానికి పిలుపునిచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌లో నిర్బంధించడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ అన్నారు. సోమవారం యూత్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ వారికి సంఘీభావంగా స్థానిక పోలిస్ స్టేషన్‌కు వెళ్ళి అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో నార్కట్పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు చిల్క శ్రీను, తొగురవెల్లి నాగరాజు, సూరబోయిన ప్రసాద్,



శ్రీపతి గణేష్, పెద్దింటి అనిల్ రెడ్డి, రాచకొండ సాయికుమార్, దాసరి శివరాం రెడ్డి, శివ , అఖిల్ తదితరులు ఉన్నారు.

# ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా వేసిన ప్రతిష్మాత్మకమైన అడుగు కంటి వెలుగు అని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని యడవెల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగప రుచుకుంటూ కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాల మేరకు కళ్ళజోళ్ళు, మందులు పొందాలని, అదే విధంగా శస్త్రచికిత్సలు అవసరమైన వారికి రిఫర్ చేయడం కూడా జరుగుతుదంని అన్నారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరూ శిబిరంలో పాల్గొనే విధంగా ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, వైద్య సిబ్బంది, స్థానిక



నాయకులు బొక్క భూపాల్ రెడ్డి, శాంతి రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన సదస్సు

*నాగారం 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మహిళా సమాఖ్య మండలి కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు సెంటర్లను త్వరగా ప్రారంభించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, మంచినీళ్లు, కరెంట్ సౌకర్యంతో పాటు ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని సూచించారు. సెంటర్ నిర్వాహకులు అవకతవకలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ సమావేశంలో ఏఓ గణేష్, ఏపిఎం చల్లా ఆనంద్, ఏఇఓలు సాయిరాజ్, రమ్య, మసీమ, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# బంధాల విలువలు తెలిపే సినిమా బలగం

*నాగారం 10 ప్రభాతవార్త*



నేటి సమాజంలో బంధాల విలువలు తెలిపే సినిమా బలగం అని నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ ప్రేమలత వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సొంత ఖర్చులతో బలగం సినిమాను గ్రామ సెంటర్‌లో ప్రదర్శన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి హైటెక్ యుగంలో స్వార్థాలతో ద్వేషాలతో చిన్నచిన్న గొడవలకు దూరం అవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు. కుటుంబంలో విలువలు మరిచి దూరమవుతున్న కుటుంబాలు ఈ సినిమాను చూస్తే బంధాలు దగ్గరవుతాయని అన్నారు. గ్రామంలో బలగం సినిమాను ప్రదర్శించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన గిరిజన యువకుడు

*గరిడేపల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామానికి చెందిన గుగులోతు నగేష్ అనే యువకుడు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో జరిగే బీచ్ టార్గెట్ బాల్ గేమ్‌కు నగేష్ ఎంపికయినట్లు టార్గెట్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబునాయక్ సోమవారం తెలిపారు. ఈనెల 12 నుంచి 16 వరకు గోవాలో నిర్వహిస్తున్న 1వ సీనియర్ బీచ్ టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్‌కు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున న్నట్లు తెలిపారు. నగేష్ ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# సామాజికతకు, కుటుంబాల ఐక్యతకు నిదర్శనం 'బలగం'

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 10 ప్రభాతవార్త*



నేటి సమాజంలో పెరిగిపోతున్న, ధనదాహం, స్వార్థం వంటి విషబీజాలను రూపుమాపి ప్రేమానురాగాలు, బంధాలు, బాంధవ్యాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ "బలగం " చిత్రాన్ని తెరకెక్కించిన తీరు ఎంతో బాగుందని, ప్రతీ ఒక్కరూ దీనిని చూసి మనలో మనకు ఉన్న భేదాభిప్రాయాలను తుడిచి వేసి అందరూ కలిసి మెలిసి ఉండాలని నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య అన్నారు. సోమవారం సామాజిక స్పృహను మేల్కొలిపే విధంగా అందరి ఆదరాభిమానాలను చూరగొంటున్న బలగం చిత్రాన్ని మండల కేంద్రంలోని 13వ వార్డులోని హమాలి వాడలో పెద్ద తెరపై ప్రదర్శించగా ఆయన ప్రజలతో కలిసి చిత్రాన్ని వీక్షించి మాట్లాడారు. చిత్ర ప్రదర్శనకు ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సైదులు యాదవ్, మట్టిపల్లి శ్రీనివాస్, నరేశ్, శ్రీనివాస్, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని చిత్రాన్ని వీక్షించారు.

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

**అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**



సూర్యాపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

జిల్లాలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. గ్రామంలో మహిళ చైతన్యానికి ఎనలేని కృసి చేసిన సందర్భంగా జాతీయ స్తాయిలో మహిళా స్నేహ పూర్వక పంచాయితీ కింద అవార్డు అందుకున్న ఏపూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ సానబోయిన రజిత, కార్యదర్శి ఎలక ఉమారాణి లను జెడ్‌సీఈఓ సురేష్, డిపిఓ యాదయ్య, పిడి డీఆర్‌డీఏ కిరణ్‌కుమార్ లతో కలసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలకు పోటీగా గ్రామాములు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని, గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు

చండూరు/గట్టుపల్,10ఏప్రిల్,ప్రభాతవార్త:




ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం గట్టుప్పల్ మండల కమిటి సభ్యుడు కర్నాటి సుదాకర్ అన్నారు. సోమవారం గట్టుప్పల టౌన్‌శాఖ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు,ఇంటి జాగా కలిగిన వారికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని,జాగాలేని పేదలందరికి డబుల్‌బెడ్రూం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలలో మౌలిక సదుపాయాలు , తదితర సమస్యల సాధనకై పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని కర్నాటి సుదాకర్ , వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం చిన యాదయ్య, కర్నాటి యాదయ్య,పసుపుల చెన్నయ్య, మొద్దు గాలయ్య, పసుపుల రాములు, పెదగాని నరసింహ, ఖమ్మం, అబ్బయ్య తదితరలు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్‌డీలర్లు

చండూరు/గట్టుపల్,10ఏప్రిల్,ప్రభాతవార్త:



చండూరు మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ అర్చన రెడ్డిని చండూరు పట్టణ రేషన్ డీలర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సైదులు, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొన్యాల వెంకటాచారి, పున్న సైదులు, అయితెగోని జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు అవగాహన

పెన్‌పహాడ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు మండల తాహశీల్దార్ శేషగిరిరావు అవగాహన కల్పించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో ఏఈఓలకు, సీఈఓలకు, సీసీలకు, విఓఏలకు, కంప్యూటర్ ట్యాబ్ ఆపరేటర్లకు, నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, అసిస్టెంట్ ప్రాజెక్టు, మేనేజర్ అజయ్‌నాయక్, చెన్నయ్య, సైదయ్య, అధికారులు, ఏఈఓలు, సీఈఓలు, సీసీలు విఓఏలు పాల్గొన్నారు.

# టీపీయుఎస్ మండల అధ్యక్షునిగా హరీష్

పెన్‌పహాడ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం టీయుఎస్ మండల అద్యక్షుడిగా దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు హరీష్‌కు ఆ సంఘం జిల్లా అద్యక్షులు గుండు రాంబాబుగౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అద్యక్షులు హరీష్ మాట్లాడుతూ ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ప్రొప్రైటర్స్ చెన్ను సుదర్శన్‌రెడ్డి, జడ అభినవ్, సంఘం సభ్యులు, బీంపల్లి, ప్రవీణ్, ఒగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిర్శనపల్లి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ సావిత్రి చక్రదర్, ఎంపీటీసీ గాడ్డుల రజిత లింగరాజు, వైద్యాదికారి కీసర ఆశ్రిత రెడ్డి, పంచాయితీ కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సంతాపం వ్యక్తం



నూతనకల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మండండల కేంద్రానికి చెందిన వీరమల్ల కోటమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా స్థానిక ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి లు వారి మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి సహాయ సహమకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల హుస్సేన్, వెంకన్న, నర్సయ్య, జటంగి మల్లయ్య, పూసపల్లి శ్రీను, వీరమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

శాలిగౌరారం 10 ప్రభాతవార్త



శాలిగౌరారం మార్కెట్‌కు చెందిన మాదు నాగరాజు పావని దంపతుల కుమారుడు నాగరాజు పుట్టినరోజును పురస్కరించుకోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పి స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, మెంబర్లు గుండ్ల రాంమూర్తి, మురారిశెట్టి కరుణాకర్, ఉంద్రాతి వినయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదవ రోజు పరీక్ష కేంద్రాలలో మజ్జిగ పంపిణీ

శాలిగౌరారం 10 ప్రభాతవార్త



శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణగౌడ్ దాత సహకారంతో వారి తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్ధం మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పోలీస్, వైద్య సిబ్బందికి ఐదవ రోజు సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, మారం వేణుగోపాల్‌రెడ్డి, మురారిశెట్టి కరుణాకర్, కందుకూరి భీష్మచారి, దాచవరం జగదీష్‌బాబు, గుండ్ల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకలపహాడ్‌లో బలగం సినిమా ప్రదర్శన

శాలిగౌరారం 10 ప్రభాతవార్త



శాలిగౌరారం మండలం ఇటుకలపహాడ్ గ్రామంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణగౌడ్ తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్ధం సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లి సైదులు, నాయకులు అక్కినెపల్లి శ్రీరాములు, శేషరాజుపల్లి వెంకన్న, అంబటి రమేష్, యంగలి రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తోటి వారికి సహాయం చేయాలి

శాలిగౌరారం 10 ప్రభాతవార్త



తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య అన్నారు. సోమవారం చైతన్య భారతి సహకారంతో ఎన్‌హెచ్‌ఆర్‌సి శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో అంగడి నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన పలు గ్రామాల ప్రజలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీకి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మామిడి తిరుపతి, డాక్టర్ సంధ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పరంకుశం, ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ అధ్యక్షులు అల్లే రాములు, ప్రధాన కార్యదర్శి సిలివేరి కిరణ్‌కుమార్, దాసరి దేవచిత్తం, భాషమల్ల ప్రశాంత్, కొమ్మిడి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని విజయలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ పూజారి పాల గణపతిశర్మ-రమాదేవి దంపతులు షష్టిపూర్తి కార్యక్రమంతోపాటు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో దేవరకొండ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆశీర్వదించారు. ఆయనవెంట రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, వస్కుల శ్రీను, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎలిమినేటి సాయి, రమావత్ తులసీరాం



నాయక్, పూరే జనార్ధన్, చంద ధనుంజయ, నాయిని తిరుమల్‌రెడ్డి, తోటపల్లి శ్రీను, రమావత్ శ్రీను నాయక్, అందుగుల వెంకటేశ్, బొడ్డుపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)

కరాటేతో ఆత్మరక్షణ లభిస్తుందని, ప్రస్తుత సమాజంలో బాలబాలికలు తమ ఆత్మరక్షణ కోసం తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని మాస్టర్ సురేష్ సూచించారు. సోమవారం బెల్టు గ్రేడింగ్, కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ కరాటే శిక్షణతో ఆపద సమయంలో తమకు తాము రక్షించుకోవచ్చని తెలిపారు. బాలబాలికలు ప్రమాదకర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉంటుందన్నారు. రెండు నెలల శిక్షణలో విద్యార్థులు కరాటే క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించడం అభినందనీయమని అన్నారు. 30మంది విద్యార్థులకుగాను 25మంది విద్యార్థులు గెలుపొందారు. ఈకార్యక్రమంలో ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, టిఎస్ చీఫ్, స్టేట్ కమిటీ మెంబర్ విశ్వనాథ్, రామ్‌కుమార్, శ్రీజ, కరాటే మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి యత్నం

దేవరకొండ,10ఏప్రిల్,(ప్రభాతవార్త):

రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తున్న టిఎస్పీఎస్సీ,పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీల వ్యవహారంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ దేవరకొండ పట్టణంలో సోమవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ శ్రేణులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి యత్నించారు. ఆందోళ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తపరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ,ఇందుకు పేపర్ల లీకేజీలే నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే టిఎస్పీఎస్సీ,పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజిలపై సిబిఐ విచారణ చేపట్టి , అసలు సూత్రధారులను అరెస్టు చేసి శిక్షించాలన్నారు. రానున్న రోజుల్లో ఈ గుడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ది చెప్తారని అన్నారు. క్యాంపు కార్యాలయ ముట్టడి సందర్భంలో పోలీసులకు నాయకులకు జరిగిన తోపులాటలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ కాలుజారి కింద పడటంతో స్వల్ప గాయాలుకావడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, కొర్ర నాగరాజు, సుజిత్‌కుమార్, రమేష్





నాయక్, ముకురోజు రాజు, ఎర్ర నగేష్, కేతావత్ సుభాష్, నేనావత్ నాగార్జున, హరి, కుమార్‌నాయక్, కార్తీక్ నాయక్, సన్నీ సీతారాం, రాజీవ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)




మండల కేంద్రంలో సాగర్‌రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా శ్రీసాయి స్టోన్ క్రషర్స్, మహాలక్ష్మీ స్టోన్ క్రషర్స్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రయాణీకులు, రైతులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు వస్కుల శ్రీను, జైపాల్ రెడ్డి, బిఆర్ఎష్ మండల ఉపాధ్యక్షుడు అందుగుల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

దేవరకొండ,10ఏప్రిల్,(ప్రభాతవార్త):



13న దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం ,పట్టణ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని,కార్యక్రమానికి బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ,ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్, అలీ, రైతు విభాగం అధ్యక్షులు మునికుంట్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశిత కొలతల ప్రకారం పనులు చేయాలి..గరిష్ట వేతనం పొందాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



గరిష్ట వేతనం పొందాలని, ఉపాధి హామీపథకంలో పనిచేసే కూలీలు సమయపాలన పాటించి,సకాలంలో పాని ప్రదేశానికి చేరుకొని , నిర్ధేశిత కొలతల ప్రకారం పనిచేసే గరిష్ట వేతనం పొందాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో చేపట్టేందుకు కొత్త పనులను గుర్తించి, కమ్యూనిటిపిట్ పాంపాండ్ సైటు గుర్తించి అంచనాలు రూపొందించాలన్నారు. ప్రతి గ్రామపంచామయతీలో 150మంది తగ్గకుండా కూలీలు పనిచేయాలని, మొక్కలను ఎంపిక చేసుకొని, నాణ్యమైన విత్తనాలతో నూరుశాతం మొలకెత్తేలా చూడాలన్నారు. వర్మీకంపోస్టు షెడ్లను మనుగడలోకి తీసుకొచ్చి వారంలో సేంద్రియ ఎరువు తయారయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి , ఇంచార్జి ఏపిఓ కళావతి, టిఎలు పురుషోత్తం, అండాలు, రేణుక, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి , రామయ్య, రవీందర్‌రెడ్డి , చందర్‌నాయక్, జానకిరాములు, గిరిప్రసాద్, విజయ్‌కుమార్, అనితతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

త్రిపురారం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు నరిసింగ్ యాదగిరిగౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి నరసింహ, మండల ప్రధానకార్యదర్శి మేదరి సైదులు, మేకల రామకృష్ణ, గండికోట గోపి, దామెర సంతోష్,రాంబాబు, నేనావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



ఎంసిపిఐయూ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి మహ్మద్ గౌస్ 2వ వర్ధంతి స్తూపావిష్కరణ చేసి మాట్లాడుతూ ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం కోరుతూ ఎంసిపిఐయూ పార్టీ నిర్మాణం చేసిన అమరుడు గౌస్ అని కొనియాడారు. 2021 ఏప్రిల్ 19న అనారోగ్యంతో మరణించిన గౌస్ ద్వితీయ వర్ధంతి సభ వరంగల్ జిల్లా కొత్తూర్ గ్రామంలో ఈనెల 19న ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సభకు జాతీయ కార్యదర్శి మద్దికాయల ఆశోక్‌ఓంకార్, ఆర్ఎంపిఐ జాతీయ కార్యదర్శి మంగత్‌రాంపాసా, పొలిట్‌బ్యూరో సభ్యులు రాజాదాస్, కిరణ్‌జిత్‌సింగ్, నేకొన్, ఉపేందర్‌రెడ్డి , రవి, నాగభూషణం తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణశాఖ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జాతీయ భావంతో ఒక్కటే అని,18కోట్ల సభ్యత్వంతో 18 రాష్ట్రాల్లో ప్రభుత్వం నడుస్తుందని, కేవలం జాతీయవాదం ఒక్కటే అందరిని వసుదైక కుటుంబ దిశగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, దొండపాటి వెంకటరెడ్డి , చిలుకూరి శ్యామ్, బంటు గిరి, పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, హస్తంతరెడ్డి , రాజిరెడ్డి , కొండేటి సరితశేఖర్, రవికుమార్, అంతయ్య, ఏడ్ల రమేష్, రామచంద్రారెడ్డి , పులి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలి

**త్రిపురారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు దోహదపడే వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కాళిందని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో స్వచ్ఛభారత్ మిషన్(గామీణ్) శిక్షణ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గతంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లలో రెండు సోపీట్లు ఉండేలా చూడాలన్నారు. మరుగుదొడ్ల వినియోగం వల్ల కలిగే లాభా నష్టాలను అమె వివరించారు. అనంతరం జిల్లా స్వచ్ఛభారత్‌మిషన్ సమన్వయకర్త శంకర్‌బాబు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 10 వరకు నిర్వహించే ఓడిఎఫ్, ఎడిఎఫ్‌ప్లేస్, ఓడిఎఫ్‌సుస్థిర, గణ, వ్యర్థపదార్థాల నివారణ, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణా రీసోర్స్‌పర్సన్స్ నర్సింహ్మాచారి, మోహినోద్దీన్‌లు మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ ప్రణాళిక తయారీపై అవగాహన కల్పించడంతో పాటు



గ్రామపంచాయతీల్లో తడి,పొడి చెత్త సేకరణను పంచాయతీలు పారదర్శకంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో వర్మీకంపోస్టు షెడ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, ఎపిఓ సూరానాయక్, ఎపిఎం అశోక్, ఇసి కిరణ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, వైద్య అరోగ్య సిబ్బంది, విఓలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి ఉనికిలేదు..కాంగ్రెస్‌కు క్యాడర్ లేదు

## -పార్టీ పటిష్టతకు అందరూ సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే భగత్‌కుమార్

**త్రిపురారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..బిఆర్‌ఎస్‌దే విజయమని, బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనే సత్తా రాష్ట్రంలో ఏ పార్టీకి లేదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుతు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలో అన్ని సర్వేల్లో బిఅర్‌ఎస్‌దే అధికారాన్ని చూపిస్తున్నాయని, 3వసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రేవంత్‌కు మాటల్లు తప్ప చేతలు లేవని, బిజెపి అధికారంలోకి వస్తామంటూ పగటి కలలు కంటుందని, రాష్ట్రంలో బిజెపికి ఉనికేలేదని, కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదన్నారు.ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి అదర్శమని, బిజెపి నాయకులు ప్రశ్నాపత్రాలు లీకే చేసి బిఅర్‌ఎస్ పార్టీని బదనాం చేయాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు రాష్ట్రంలో అధికారం కోసమే పాలకులాడుతున్నాయి తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం కాదని, రైతులను రాజుగా చేసేందుకు రైతుబంధు, రైతు భీమా పథకాలన్నారు. రాష్ట్రంలో పార్టీని ఇబ్బంది పెట్టేందుకు కుట్రపన్నుతుందన్నారు. అంతకు ముందు మండలకేంద్రంలో కోలాటాలు, భాణా సంచాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారులు పాటల రూపంలో వివరించారు. మండలంలోని లచ్చాతండా, కూన్యాతండాలకు చెందిన పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి సాదారంగా అహ్వనించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరుగు పెద్దులు, అపెక్‌బ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి , ఎఎంసి చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ రామలింగయ్య, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, నాయకులు ఫామోజు వెంకటాచారి, రామచంద్రయ్య, జానయ్య, మాదా ధనలక్ష్మి, రవినాయక్,మడుపు వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్నయాదవ్, కలకొండ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు తిరకనబోయిన నాగరాజుయాదవ్, ఖాసీం, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , సుశీల్‌నాయక్, కలగాని శ్రావణ్, హన్మంతునాయక్, చెవుల రామయ్యయాదవ్, ఎంపిటిసిలు రమాదేవి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే కేసీఅర్ లక్ష్యం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 10:**

మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఅర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట 2వ వార్డులో 5 లక్షల సీడీపీ నిధులతో ఈద్గాకు వెళ్లే రహదారికి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముస్లీం సోదరులను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుకే వినియోగించుకోవడం జరిగినదని, అదే తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ చరిత్రలోనే ముస్లీంలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమేనన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారుమైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఅర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట 2వ వార్డులో 5 లక్షల సీడీపీ నిధులతో ఈద్గాకు వెళ్లే రహదారికి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముస్లీం సోదరులను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుకే వినియోగించుకోవడం జరిగినదని, అదే తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ చరిత్రలోనే ముస్లీంలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమేనన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మవంకరయ్య, యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, పోషం శ్రీనివాస్‌గౌడ్, చల్లా మట్టారెడ్డి, కోటపాటి మధుబాబు, ముజ్జ శ్రీహరి, ముజ్జ నారాయణ, వినియ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమేష్, బెజవాడ కృష్ణ, రుద్రాక్షి మహేష్, నల్లబోతు వెంకటయ్య, అల్లి పెద్దిరాజు, మాతంగి కాశయ్య, పగడాల సైదులు, శ్రీను, గంగాభవాని, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతకాయల పద్మవెంకటేశ్వర్లు, కిరణ్, గోనే నరేందర్‌రావు, మైనార్టీ నాయకులు,

# ఘనంగా ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 10:**

అల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ జన్మదిన వేడుకలను సోమవారం హాలియాలో బంజారా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి అయనకు శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావాత్ బిక్షనాయక్, కోశాధికారి బానోతు సక్రునాయక్, కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్‌నాయక్, నియోజకవర్గ నాయకులు కిరణ్‌నాయక్, శంకర్‌నాయక్,



రవినాయక్, చైతన్యనాయక్, శ్రీనునాయక్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. కంటివెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొర్రాయిపాలెంలో గురువారం ఎంపిపి అనుముల పాండమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, వైద్యులు ముబాసిరాజ్‌దీన్, సిహెచ్‌ఓ తావునాయక్, ఉపసర్పంచ్ ఎర్రబోయిన లింగయ్య, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాయనబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, పంచాయతీ కార్యదర్శి పట్టెం బిక్షపతి, డిఎల్‌ఓ నాగయ్య, డిఇఓ కోటేశ్వర్‌రావు, మేఘన తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రకు సంఘీభావం

**చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన యేసయ్య నకిరేకల్ నుండి హైద్రాబాద్ వరకు చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం చిట్యాల పట్టణానికి చేరుకుంది. సైకిల్ యాత్రకు స్థానిక బిఆర్‌ఎస్ నాయుకలు మద్దతు తెలియజేశారు. దేశానికి ప్రధాన మంత్రిగా కెసిఆర్ రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సచివాలయానికి అంబేద్కర్ పేరు కెసిఆర్ పెట్టారని, అలాగే పార్లమెంట్‌కు కూడా అంబేద్కర్ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినందుకు కెసిఆర్‌కు కృతజ్ఞతగా యేసయ్య సైకిల్ యాత్ర చేయడాన్ని అభినందించారు. ఈ కార్యమ్రంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహా, జయరపు శివ, గంట శ్రీనివాస్‌రెడ్డి, యకారి నరేందర్, ఆవుల ఆనంద్, జిట్ట శేఖర్, గండమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ అఫీస్ ముట్టడి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 10:**

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి రాష్ట్ర ఇన్‌చార్జ్ రమేష్‌బాబు అదేశానుసారం నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్వర్యంలో సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు అఫీస్ ముట్టడి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీఎస్‌పీఎస్, 10వ తరగతి పేపర్స్ లీక్స్ జరగినిప్పటికీ అధికార ఎమ్మెల్యేలు ఇంత వరకు దానిపైన అంటిపట్టనట్టుగా వ్యవహారంచడం విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను అశుభపాలు చేసి నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహారించడం చాలా బాధాకరమన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఅర్‌ఎస్‌ను తెలంగాణ యువత గద్దె దించడం కాయమన్నారు. క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న యువజన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, ఉపాధ్యాక్షులు మేరావత్ మునినాయక్, అయితగోని సతీష్, మురళి, అనుముల అంజి, శ్రీకాంత్, కరెండ్ల నర్సింహా, బొంగరాల ఏసురాజు, బిళ్లకంటి మహేస్, నితిన్, సూర్యచంద్ర, అనంద్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ప్రకాష్, విజయ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# అధికారదర్పంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు

### కాంగ్రెస్ నేత దైద రవీందర్

*నకిరేకల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

నకిరేకల్‌లో రోడ్డు విస్తరణ పనులను అధికారపార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన అధికారదర్పంతో ఇష్టారీతిగా విస్తరణ చేయిస్తూ డ్రైనేజీలను నిర్మిస్తూ ఇటు ప్రజలను, అటు వ్యాపారస్తులను అరిగోసు పెట్టిస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ విమర్శించారు. సోమవారం ఆయన నకిరేకల్‌లో విలేకరులతో మాట్లాడుతూ అవసరం ఉన్న చోట తక్కువ ఫీట్ల విస్తరణ అవసరంలేని చోట ఎక్కువ ఫీట్ల విస్తరణ చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన ప్రజలను తీవ్ర ఇబ్బందులను



పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేను ఇంటివద్ద కూర్చొబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ఎయిమ్స్‌లో పనులను పరిశీలించిన మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ఇటీవల హైదరాబాద్‌కి విచ్చేసిన ప్రధానమంత్రి మోదీ ఎయిమ్స్‌కి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా సోమవారం బీబీనగర్‌లోని ఎయిమ్స్ లో పనులను భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, కాదురి అచ్చయ్య, తిరుమల కృష్ణ, లెంకలపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనుచరున్ని పరామర్శించిన బచ్చుపల్లి

*నకిరేకల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మండలంలోని మండలాపురంనకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య అనుచరుడు దండి రఘు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతుండగా సోమవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయితేజ, శంకర్, రాజు, చంటి, అనిల , సంతోష్, సంపత్, సందీప్, బాబు, మహేష్, మధు, మురళి, శివ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

నకిరేకల్ పురపాలిక ప్రధాన రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను కోరారు. సోమవారం ఆయన రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. నకిరేకల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే అభివృద్ధి చేస్తున్నామని, అందుకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాల్సిందిగా ఎమ్మెల్యే చిరుమర్తి విజ్ఞప్తి చేశారు. నకిరేకల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములు కావాలని కోరారు. మధ్య నుంచి ఇరువైపులా యాభై అడుగుల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టినందున భవిష్యత్ అవసరాల దృష్ట్యా సహకరించాలన్నారు.

## జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా ఆరూరి

*నకిరేకల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నకిరేకల్ పట్టణానికి చెందిన ఆరూరి వెంకటేశ్వర్లును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఆరూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, బిసి కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్, సభ్యులు కిషర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, గండిచెరువు వెంకన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.



## డిండి తహశీల్దార్‌గా కుందేటి చంద్రశేఖర్

*డిండి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

డిండి మండల తహశీల్దార్‌గా కొండమల్లేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న కుందేటి చంద్రశేఖర్‌ను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా సోమవారం ఆయన డిండి మండల తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.



## కాంగ్రెస్‌పార్టీకి సోమన్న సేవలు చిరస్మరణీయం

*కట్టంగూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మండలంలో కాంగ్రెస్‌పార్టీకి మాజీ సర్పంచి కాపుగంటి సోమన్న చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో దివంగత నేత,మాజీ సర్పంచి కాపుగంటి సోమన్న 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందిని రాజకీయంగా ఎదిగేందుకు మార్గదర్శకులుగా నిలిచిన మహనీయుడు సోమన్న అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక సర్పంచి చెనగోని సతీష్, సోమన్న కుటుంబికులు కాపుగంటి శ్రీనివాస్, కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు రామన్న, పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకిరాములు, కానుగు వెంకన్న, యర్కల సత్తయ్య, బాలచందర్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉయ్యాలలు-జారుడుబండ ప్రారంభం

*కట్టంగూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



పాఠశాలల సమగ్రాభివృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అన్నివేళాలా ఉంటాయని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ, తీగల మోహన్‌రావు, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్‌కోడె, కెవిప్రసాద్, ఆకోకొరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని దుగినవెల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదిమూలం అపర్ణచంద్రశేఖర్, హెచ్ఎం మొగుళ్లపల్లి భాస్కర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కొరకు ఉయ్యాలలు-జారుడుబండలను ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.నాగయ్య, విద్యాకమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచి వనం సైదమ్మదుర్గయ్య, ఉపాధ్యాయులు సరిత, రాధిక పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఉచిత గడ్డి జొన్నల పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం జాలపాల సొసైటీ పాడి రైతులకు సోమవారం నార్ముల్ మదర్ డెయిరి డైరెక్టర్, సొసైటీ చైర్మన్ గొల్లపల్లి రాంరెడ్డి, గ్రామసర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక పాల కేంద్రం మేనేజర్ అంబాల రవీందర్ పాడి రైతులకు ఎన్‌డీడీబీ నుండి వచ్చిన ఉచిత గడ్డి జొన్నలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పాడి రైతులు, కొన్నాల మల్లా రెడ్డి, బీఖం సింగ్, కనకయ్య, ఆంజనేయులు, రాంచంద్రారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కాయితిబాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, డెయిరి సూపర్‌వైజర్ రాములు, సొసైటీ సిబ్బంది రమేష్, కర్షాకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో శతకోటి హరేరామ నామ జప యజ్ఞం



*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శతకోటి హరేరామ నామ జయ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాను శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. మాడిశెట్టి సత్యనారాయణ, సకినాల శ్రీనివాసులు, జడల ప్రవీణ్‌కుమార్, బెజుగం నాగభూషణం, బుడుమ సత్యనారాయణ, నాళ్ళ శేఖర్, బెజుగం చంద్రశేఖర్, బీర్రు శ్రీనివాసులు, బీర్రు సుదర్శన్, నంగునూరు సోమయ్య, లక్ష్మణ్ టీచర్, మహిళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా వెల్గటూర్,ఎండపల్లి మండలాల్లోని టిఎస్ మోడల్ స్కూల్ కుమ్మరిపెల్లి ఈ మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరీక్షల పరిశీలకులు ఎగ్గడి ఉపారాణి సోమవారం తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.పాఠశాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని చీఫ్ సూపరిండెంట్లకు సూచించారు.విద్యార్థులు అనారోగ్యంతో ఆందోళనకు గురైనప్పుడు ఎఎన్ఎంలు చికిత్స చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం చుట్టు 144 సెక్షన్ ఉన్నందున హాల్లోకి ఎవరినీ అనుమతించవద్దని ఎస్కార్డ్‌లకు ఆమె సూచించారు.పరీక్ష కేంద్రాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆమె వెంట మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ఉన్నారు.కాగా ఎండపల్లి పరీక్ష కేంద్రంలో సిఎస్‌గా బి.తిరుమల,వెల్గటూర్ పరీక్ష కేంద్రంలో సిఎస్‌గా నర్సింగ్,టిఎస్ మోడల్ స్కూల్ కుమ్మరిపెల్లి కేంద్రంలో కె.శారదా విధులు నిర్వహిస్తున్నారు.

# మిషన్ వాత్సల్య పథకం ధరఖాస్తుకు చివరి తేది ఏప్రిల్ 15

అనంతగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఎవరైనా పిల్లలు 0-18 సంవత్సరాల వయసు గల పిల్లలకు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు లేని పిల్లల ఆర్థిక లేదా ఇతర అనగా పిల్లల వైద్య విద్య మరియు అభివృద్ధి అవసరాలు తీర్చడానికి కొంత సహాయం అందించడానికి కేంద్ర ప్రాయోజిత పథకం అయినటువంటి మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుంది. ఇది కొన్ని షరతులతో కూడుకుని ఉంటుంది. ఈ స్పాన్సర్‌షిప్ ద్వారా పిల్లలకు నెలకు రూ. 4 వేలు అందించడం జరుగుతుంది. ఈ పథకం కేంద్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుది. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు.

### మిషన్ వాత్సల్య పథకానికి ఎవరు అర్హులు?

1) స్పాన్సర్‌షిప్ కార్యక్రమం మంజూరు కొరకు నిరుపేద, నిస్సహాయ స్థితిలో 18 సంవత్సరాలలోపు వయస్సు లోపు పిల్లలు అర్హులు. వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబం వదిలేసిన తల్లి యొక్క పిల్లలు.

2) అనాధ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న అనాధ బాలలు.

3) ప్రాణాంతక వ్యాధులతో భాదపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు

4) ఆర్థికంగా, శారీరకంగా పిల్లలను పెంచలేని నిస్సహాయ తల్లిద ండ్రుల పిల్లలు.

బాలన్యాయ(రక్షణ, ఆదరణ) చట్టం - 2015 ప్రకారం రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలు. ఇల్లు లేని బాలలు, ప్రకృతి వైపరీత్యాలకు గురి అయిన బాలలు, బాల కార్మికులు, బాల్య వివాహ భాదిత బాలలు, హైచ్ఐవి/ఎయిడ్స్ భాదిత బాలలు, అక్రమ రవాణాకు గురైన బాలలు, అంగ వైకల్యం ఉన్న బాలలు, తప్పిపోయిన పారిపోయిన బాలలు, వీధి బాలలు, బాల యాచకులు, హింసకు/ వేధింపులకు/ దుర్వినియోగం/దోపిడీలకు గురైన బాలలు, సహాయం ఆశ్రయం కావాల్సిన బాలలు ఈ పథకానికి అర్హులు.

### పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్ మంజూరైన బాలలు:

తండ్రి మరణించిన అనగా తల్లి వితంతువుగా ఉన్న విడాకులు తీసుకున్న(కోర్టు నుండి పొందిన ఆదేశాలు ఉండాలి లేదా గ్రామ పెద్దల సమక్షంలో రాసుకున్న ఒప్పంద పత్రంతో ధరఖాస్తు చేయవచ్చు కానీ కమిటీ నిర్ణయమే ఫైనల్) లేదా కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు. పిల్లలకు తల్లి, తండ్రి ఇద్దరు మరణించి అనాథలుగా ఉండి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్న వారు. తల్లిదండ్రులు ప్రాణాపాయ లేదా ప్రాణాంతక వ్యాధికి గురైన వారు. బాల కార్మికులుగా గుర్తించబడిన పిల్లలు, కుటుంబంతో లేని పిల్లలు, అంగ వైకల్యం కలిగిన పిల్లలు. ఇంటి నుండి పారిపోయి వచ్చిన పిల్లలు, బాల యాచకులు, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన పిల్లలు. వీధులలో నివసిస్తున్నటువంటి పిల్లలు, దోపిడికి గురైన పిల్లలు. కోవిడ్ - 19 అనగా కరోనా వలన తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు ఎవరైనా పీఎం కేర్స్ పథకం నమోదు అయినటువంటి పిల్లలు.

### మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ ఆర్థిక పరిమితి ఏమిటి?

1) రెసిడెన్షియల్ స్కూల్ నందు చదువుతున్న బాలలకు ఈ పథకం వర్తించదు.

2) ఈ పథకానికి అర్హులైన పిల్లలకు గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ సంస్థ ఆదాయం రూ. 72 వేలు, అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో రూ. 96 వేలకు మించి ఉండరాదు.

### మిషన్ వాత్సల్య నిధులు కేటాయింపు ఎలా?

స్పాన్సర్‌షిప్ కార్యక్రమం 18 సంవత్సరాల వయస్సు నిండే వరకు లేదా మిషన్ వాత్సల్య పథకం ముగింపు వరకు బాలలు కుటుంబాన్ని విడిచిపెట్టి ఇనిస్టిట్యూషన్‌లో చేరినప్పుడు ఈ స్పాన్సర్‌షిప్ ఆర్థిక సహాయం నిలుపుదల చేయబడుతుంది.

పిల్లలు 30 రోజులకు మించి స్కూల్‌కు హాజరు కాని యెడల సదరు స్పాన్సర్‌షిప్ నిలుపుదల చేయబడును.(ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మినహాయింపు కలదు)

ఈ పథకానికి అర్హులైన పిల్లలు భవిష్యత్‌లో ఏదైనా హాస్టల్స్‌లో జాయిన్ అయితే అక్కడి నుండి పథకం నిలుపుదల చేస్తారు. ఈ స్పాన్సర్‌షిప్ కమిటీ వారు ప్రతి స ంవత్సరం ఈ పథకాన్ని సమీక్షించి స్పాన్సర్‌షిప్‌ను నిలిపివేయవచ్చు లేదా కొనసాగించవచ్చు.

తల్లి చనిపోయి తండ్రి వేరే వివాహం చేసుకుంటే అటువంటి పిల్లలకు ఈ పథకం రాదు. ఎందువలన అంటే తండ్రి, పినతల్లి ఉన్నందున. పిల్లల స్టడీ సర్టిఫికెట్ ఈ సంవత్సరం అనగా 2022-23 మాత్రమే సమర్పించండి.

### మిషన్ వాత్సల్యకు ధరఖాస్తుకు కావాల్సిన డాక్యుమెంట్‌లు ఏమిటి?

1) జనన ధృవీకరణ పత్రం
2) ఆధార్ కార్డు
3) తండ్రి ఆధార్ కార్డు
4) తల్లి లేదా తండ్రి మరణ ధృవీకరణ పత్రం, మరణ కారణం
5) గార్డియన్ ఆధార్ కార్డు
6) రేషన్ కార్డు లేదా ఆహార భద్రతా కార్డు
7) కుల ధృవీకరణ పత్రం
8) బాలుడి లేదా బాలిక పాస్‌ఫోటో
9) స్టడీ సర్టిఫికెట్
10) బాలుడి లేదా బాలికల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లేదా తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకులతో కలిపిన జాయింట్ అకౌంట్.

ఏప్రిల్ 15వ తేదీ లోగా ధరఖాస్తులను సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

# ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యం

### యువత ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి రవి
### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు గందమల్ల చెన్నయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు యువత అధ్యక్షులు కోడిపెల్లి విష్ణు ఆధ్వర్యంలో భీమారం మండలం మన్నెగూడెంకు చెందిన ఉమ్మడి రవిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక రాజ్యాంగానికి పరిమితం కాదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దిశా నిర్దేశం చూపించిన వ్యక్తిని మహిళలకు పురుషులతో సమాన హక్కు ఉండాలన్న ఉద్దేశంతో మహిళ హిందుకోడ్ బిల్లును ప్రవేశపెట్టారని తెలియజేశారు. అంట రాని తనాన్ని రూపుమాపే విధంగా కులాంతర వివాహాలను ప్రోత్స హించాలన్నారు. మాలలంతా ఏకమై హక్కులు సాధించుకోవాలని ఆయన హితవు పలికారు. నూతనంగా ఎన్నికైన ఉమ్మడి రవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి బాధ్యులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు మ్యాదరి శ్రీహరికి



ధన్య వాదాలు తెలియజేస్తూ నా వంతు సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మండలంలో ఏ ఆపద వచ్చిన ముందుంటా నన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్, యువజన ప్రధాన కార్యదర్శి ఎర్ర గోకుల కీర్తి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్ర రాజు, జనరల్ సెక్రెటరీ చింతకుంట్ల గంగాధర్, మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు కొడిపెల్లి విష్ణు రూరల్ మండల అధ్యక్షులు రాకేష్, నాయకులు తరాల చిన్న గంగన్న, కొడిపెల్లి భోగి కుమార్, రాజు, సిపెల్లి చందు తదిత రులున్నారు.

# 2రోజుల్లోనే హత్యకేసును ఛేదించిన పోలీసులు

### ఇరువురి నిందితుల అరెస్టు,రిమాండ్

ప్రభాతవార్త సూర్యాపేట




ఈనెల 7న ఆత్మకూర్ ఎస్ మండలంలోని ఇస్తాలపురంలో నిమ్మల ఉమాదేవి(65)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి పారిపోగా గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన ఎస్ఐ కేసు నమోదు చేయగా సూర్యాపేట సబ్‌డివిజన్ డీఎస్పి పర్యవేక్షణలో రూరల్ సిఐ సోమనారాయణ్‌సింగ్ ఆధ్వర్యంలో కేసు తదుపరి దర్యాప్తు జరిపి విచారణ జరిపారు. ఈనెల 10న ఉదయం 9గంటలకు అనుమానితులు అయిన ఇస్తాలపురంనకు చెందిన కప్పల విజయ్, గుగులోతు ఖలేందర్‌లను విచారించగా వాస్తవాలు వెల్లడించారు. మహిళపై అత్యాచారం చేయడంతోపాటు 6తులాల బంగారం, రూ.ఐదువేల నగదును దోచుకుపోయారు. ఈమేరకు సోమవారం నిందితులను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో డిఎస్‌పి నాగభూషణం, సిఐ సోమనారాయణసింగ్, ఎస్ఐ యాదవేందర్ పాల్గొన్నారు.

# జగిత్యాల క్లబ్ సెక్రెటరీగా ముస్కు నారాయణరెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల క్లబ్ సెక్రటరీగా ముస్కు నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల క్లబ్లో ఎన్నికలు నిర్వహించారు. సెక్రటరీగా ముస్కు నారాయణరెడ్డి, ఎసిఎస్ రాజులు పోటీ చేయగా ముస్కు నారాయణరెడ్డి 61 ఓట్ల మెజార్టీతో ఎసిఎస్ రాజుపై గెలుపొందారు. అలాగే జాయింట్ సెక్రటరీగా దయ్యాల శంకర్, పులి రాము పోటీ చేయగా 192 ఓట్ల ఇద్దరికీ సమానంగా వచ్చాయి. దీంతో సెరి 6 నెలలు పదవిలో కొనసాగుతామని ఒప్పందం కాగా టాస్ వేయగా మొదట ఆరు నెలలు దయ్యాల శంకర్ కొనసాగగా మరో ఆరు నెలలు దయ్యాల శంకర్ కొనసాగగా మరో ఆరు నెలలు పులిరాము జాయింట్ సెక్రెటరీగా కొనసాగ నున్నారు. అలాగే క్యాషి యర్‌గా గాజుల నరహరి, రాధా కిషన్ పోటీ చేయగా 30 ఓట్ల మెజార్టీతో నరహరి గెలుపొందారు. అలాగే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీగా పాము సత్య నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే తొమ్మిది మంది డైరెక్టర్లుగా పోటీ చేయగా ఎనిమిది మంది గెలుపొందారు. అందులో బద్దం జగన్మోహన్‌రెడ్డి, రాచ కొండ శ్రీను, కచ్చు హరీష్, చేకూరి లక్ష్మణ్‌గౌడ్, గద్దం నారాయణరెడ్డి, అనుమండ్ల స్మార్ట్ టీటీ లక్ష్మి నారాయణ, పి.వెంకటేశ్వరరావు గెలుపొందారు. ఒకతను బుస వెంకట్, గంగారాం, ఓడిపోయాడు. వీరి పదవికాలం ఒక సంవత్సరం ఉంటుంది. కార్యదర్శిగా ఎన్నికైన ముస్కు నారా యణరెడ్డి మాట్లాడుతూ అందరినీ సమన్వయ పరుస్తూ ప్రజా ప్రతినిధులు సహాయంతో క్లబ్ అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యదర్శిగా ఎన్నికైన నారాయ ణరెడ్డికి, కార్యవర్గానికి మిత్రులు, శ్రేయోభిలాషులకు పలువురు అభినందనలు తెలిపారు.

# గీత కార్మికుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం


సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన రంగు శంకరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి పడి గాయలయ్యాయి. సోమవారం అతని భార్య లక్ష్మికి గౌడ సంఘం తరపున పది వేల రూపాయలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి ప్రసాద్‌గౌడ్, గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులు జోగినపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు మో త్కూరి సత్యనారా యణగౌడ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. నగదు రహిత వైద్యం సదుపాయం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డిఎలను విడుదల చేయాలని, ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలని, బస్సు, రైల్వేల్లో రాయితీ కల్పించాలని, ప్రతి జిల్లాకు వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ అందించాలని, డిఆర్‌సి కమిటీని త్వరలో ఏర్పాటు చేయాలని,



పాత పెన్షన్ విధానంను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కర్నాటి శంకరయ్య, కార్యదర్శి కానుగుల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బీమిడి మోహన్‌రెడ్డి, సిహెచ్.రాజయ్య, కృష్ణ, బుగ్గయ్య, వసంత, ఆగయ్య, బుచ్చయ్య, నర్సింహ, మారయ్య తదితరులున్నారు.

## గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

నడిగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన యాసంగి వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండా భీమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమ వారం ం కల్లాల వద్ద ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పించకపోవడంతో రైతులు మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనా న్నరు. లావు రకం వరి ధాన్యం క్వింటాకు రూ. 1500లకు అమ్మాల్సి వస్తుందన్నారు. ఐకెపి కేంద్రాలను ప్రారం భించి గిట్టుబాటు ధర కల్పించి రైతులు నష్టపోకుండా చూడా లన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాతకొట్ల శ్రీను, నేలమర్రి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ భూ సమస్యలను పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



కెతెలంగాణ భూమి కారవాన్‌లో భాగంగా న్యాయ నిపుణులు ప్రొ။సునీల్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం రాచకొండలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వారి భూ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి భూ ఆర్జీలపై చర్చించి వాటికి ప్రభుత్వం ధరణిలో తీసుకుంటున్న పరిష్కారాలను తహశీల్దార్‌తో కలిసి తెలుసుకున్నారు. గతంలో చేపట్టిన భూ సంస్కరణలు రైతులకు చేకూరిన లాభాలు, పరిష్కారం కానీ వాటికి చేపట్టాల్సిన మార్గదర్శకాలను రూపొందించి వాటిని ప్రభుత్వాలకు తెలియపర్చి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. రెవిన్యూ, ఫారెస్టు శాఖల మధ్యన భూ సరిహద్దుల్లో సర్వే బృందాలు ఎటు తేల్చలేక పోతున్నాయన్నారు. త్వరలోనే పోడు బూముల సమ్యలకు పరిష్కారం లభించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె నర్సి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, జక్కిడి చంద్రారెడ్డి తదితరులున్నారు.

## ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటా : గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



వలిగొండ మండలం వర్కట్‌పల్లి, గోకారం గ్రామాల్లో ట్రిపుల్ ఆర్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డిని సోమవారం మండలంలోని గూడూరు గ్రామంలో కలిశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాటా ్లడుతూ ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల బిఆర్ఎస్ నాయకులకు సంబంధించిన భూములను తప్పించి ఎకరం, రెండు, మూడు ఎకరాలు ఉన్నటువంటి పేద, చిన్న, సన్నకారు రైతుల భూములు కోల్పోతున్నారని, బిఆర్ఎస్ నాయకులు రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై ఈ విధంగా చేసినట్లు రైతులు వాపోయారు. ఈ సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి మాకు న్యాయం చేయాలని గూడూరు నారాయణరెడ్డికి విన్నవించారు. ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే వరకు మీతో ఉంటూ బిజెపి పక్షాన పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సుధాకర్‌రెడ్డి, నాగవల్లి వెంకటయ్య, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశం, యాదగిరి, దశరథగౌడ్, మల్లారెడ్డి, సత్యనారాయణ, అనిల్‌కుమార్, ఇంద్ర, శేఖర్‌రెడ్డి, నరేష్, వెంకటయ్య తదితరులున్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వ రుణాలు అందించాలి

బీబీనగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రతి దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే మోటార్ వెహికిల్స్, స్వయం ఉపాధి కోసం ఇచ్చే రునాలను విరివిగా అందించాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు కోరారు. సోమవారం తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ ఆధ్వర్యంలో జిల్లా డిడ్బ్యూడి కెవి.కృష్ణవేణి, సూపరిండెంట్ జి.శశికళ, ఎఫ్ఆర్ఓ ఎం.తిరుపతిరెడ్డిలను వారి వారి చాంబర్స్‌లో మర్యాద పూర్వకంగి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ, కొండమడుగు గ్రామశాఖ అధ్యక్షులు మచ్చ రాంప్రసాద్, కార్యదర్శి మద్దూరి నవీన్ తదితరులున్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం : ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ప్రబుత్వ లక్ష్యమని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ సారథ్యంలో అమలు అవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలందరికీ అందించేలా అధికారులు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీవాణి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నడిగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సర్పంచ్‌లు, జడ్పీటీసి, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు. వివిధ సమస్యలపై సమావేశంలో చర్చించనున్నందున సభ్యులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ముత్యాలమ్మదేవాలయంలో బోరుమోటార్ ఏర్పాటు

చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో దాత చింతకింది శ్రీనుగౌడ్ ఆర్థిక సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుబావి నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోరుబావి నిర్మాణం కోసం సహకరించిన శ్రీనుగౌడ్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సందగళ్ల సతీష్‌గౌడ్, సభ్యులు ఎరుకల మల్లేశంగౌడ్, బొంగు రమేష్‌గౌడ్, చెన్నగోని శివప్రసాద్, సిద్దు, నాగరాజు, అర్జున్, సన్ని తదితరులున్నారు.

## జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డి పోటీలు

మునగాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు సూర్యాపేట జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డి పోటీలు, 12న గ్రామ స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన సంఘాల సభ్యులు రాయిరాల సుమన్, ఆంగోతు పవన్‌నాయక్, గుండు నవీన్‌లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ టీమ్ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. గెలుపొందిన వారికి 14న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందయనున్నట్లు తెలిపారు.

## ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూగుంట్ల నరేష్ జన్మదినం సందర్భంగా సోమవారం టిఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిర్వేరు నరేష్ ఆధ్వరయంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు, అమ్మ..నాన్న అనాథ ఆశ్రమంలోని అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రావణ్‌కుమార్, ఎం.మహేష్, ఎన్.లింగస్వామి, శివ, శంకర్ తదితరులున్నారు.

## జై భీం ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని పాముకుంట గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చీకటిమామిది ఎల్లమ్మ కుటుంబానికి ఆదివారం రాత్రి జై భీం ఆదర్శ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. దాదాపు ఇప్పటి వరకు యూత్ తరుపున 50 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్, సన్ని, అంబేద్కర్, రమేష్, కేశవులు, జాన్, శేకర్, గణేష్, రాజు, దినకర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు భరోసా

## బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

### గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించి మాట్లాడిన ఎస్‌పి కె.అపూర్వరావు

ప్రభాతవార్త-నల్లగొండ

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 35మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు, ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేశాడని, ఫైనాన్స్ సమస్యలపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువచేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితులయొక్క ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్ష చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సులభం

### -ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

వలిగొండ ప్రభాతవార్త:

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారుల నివేదికలను, సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు పర్చి అభివృద్ధిలో దేశంలోనే ముందుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణాలలో, పల్లెల్లో కూడా సుందరంగా, అన్ని మౌళిక వసతులతో ఉండేందుకు పెల్లెప్రగతిలో గ్రామాలను శుభ్రం చేయించారు. ప్రతి గ్రామంలో వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వణాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు అనేక సౌకర్యాలను ఏర్పార్చుతున్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు అయిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గర్వంగా చెప్పుకునే అభివృద్ధి ఈ సంవత్సరాంలో సాధించుకున్నారు. ప్రతి గ్రామంలో మౌళిక వసతులైన నీటి సరఫరా మిషన్ భగీరథ ద్వారా సాగునీరు, మిషన్ కాకతీయ పథకం ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రతి గ్రామంలో అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగినది. కనివిని ఎరుగని రీతిలో నాలుగు సంవత్సరాలలోనే అభివృద్ధి పర్చామని గర్వంగా ప్రజల వద్ద వెల్లవచ్చునని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు కలిసికట్టుగా సహకరించుకొని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భీమలింగం కాల్వ మరమత్తులకు 4 కోట్లు మంజూరి కాగా గత కాంట్రాక్టర్ 2 కోట్లు వరకు పనిచేసి మాని వేయడంతో పూర్తి కాలేక పోయిందని, మిగిలిన పనులు పూర్తి చేయుటకు కాంట్రాక్టర్ కొరకు ఎదురు చూడడం జరుగుతుందని అన్నారు. మొదటి సారి మండల సర్వసభ్య సమావేశానికి రావడంతో ఆమెను కార్యాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లేంకల గీతారెడ్డి, వైస్ ఎంపీపీ రాజు, ఉమ బాలనర్సింహ, నయాబ్, తహసీల్దార్ ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పాట పాటకోసం కాదు ప్రజలకోసం

గరిడేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రజా కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని పాట పాట కోసం కాదని ప్రజలకోసమని ప్రజలను చైతన్యవంతులను చేయటమే పాట లక్ష్యమని అరుణోదయ సంస్థ జిల్లా నాయకులు గండు నగేష్ అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో అరుణోదయ వ్యవస్థాపకులు కానూరి వెంకటేష్‌రావు 8వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నక్సల్‌వారి శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలకు ఊతమిచిన ప్రజాకళాకారుడు గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్‌రావు ఆశయాలను కొనసాగించాలని కోరారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచి కాలుకు గజ్జె కట్టి కళని గలాన్ని పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై ఎక్కుపెట్టిన కళాకారుడని కొనియాడారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు ఆదూరి శ్రీను, అఖిల భారత రైతుకూలి సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు, సిపిఐ న్యూడెమొక్రసీ గ్రామ కార్యదర్శి వీసాల వెంకటేశ్వర్లు, వల్లభదాసు రాజు, దుగ్గి తిరపయ్య, అనంత సైదులు, దూదిపాల గోపి, గండు మల్లయ్య, అనంతు అశోక్, వల్లపుదాసు శివ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని కలెక్టర్‌కి వినతి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం రైతులకు ధాన్యం ధర రూ.2400లు ఇచ్చిన మిల్లర్లు ఇప్పుడు తగ్గించారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధర తగ్గిస్తున్నారన్నారు. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు, వికలాంగులకు సదరం క్యాంపులు నిర్వహించి బిసి బంధును అమలు చేయాలన్నారు. ఆయన వెంట లక్ష్మీనారాయణ, వెంకటయ్య, సైదులు, అశోక్, శ్రీను, రమేష్‌లున్నారు.

# మోడల్ హబ్‌గా ఎయిమ్స్

### మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

బీబీనగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



దేశంలో ఉన్న ఎయిమ్స్‌లల్లో బీబీనగర్ ఎయిమ్స్ రెండో అతిపెద్ద ఎయిమ్స్‌గా ఏర్పడనుందని, ఒక మెడికల్ హబ్‌గా మారబోతుందని మాజీ ఎంపి డా॥ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ పురోగతి చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజల కళ పార్టీలకు అతీతంగా ఉద్యమ కళ నెరవేరిందన్నారు. ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారని, జూన్ నెల వరకు 80 శాతం పనులు పూర్తి చేయాలని ప్రధాని అధికారులకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమ సమయంలో నుంచి నీమ్స్‌ను ఎయిమ్స్‌గా మార్చాలన్నదే తన లక్ష్యం దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మంత్రులతో కలిసి తాను కృషి చేసినట్లు తెలిపారు. రూ.1026 కోట్లు ఉన్న ఎయిమ్స్ బడ్జెట్‌ను రూ.1366 కోట్ల ఆమోదం చేసి ఎయిమ్స్ పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రానున్న కాలంలో అత్యాధునికమైన వైద్యం బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా ప్రజలకు అందడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకువసేత మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, నర్ల నర్సింగరావు, బందారు లింగస్వామి, సిహెచ్.శ్రీను, సూదగాని హరిశంకర్‌గౌడ్, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణగౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ పోతంశెట్టి రవీందర్, జిల్లా గీతా సెల్ అధ్యక్షులు కృష్ణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, నాయకులు పోతోళ్ల శ్యామ్‌గౌడ్, ఆముదాల రాజేందర్, గడ్డం జంగారెడ్డి, బోయపల్లి గోపాల్‌రెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, వెంపటి సుదర్శన్, దీకొండ సత్యనారాయణ, కృష్ణ, సతీష్ నాయక్, బాలస్వామి, శ్రీకాంత్, సాయి, వెంకటేష్, సత్తిరెడ్డి, జాన మల్లేశం, కడెం సాయిలు, పసులాది రామచందర్, కొండల్‌గౌడ్, భానుచందర్ తదితరులున్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

యాదాద్రిభువనగిరి (ప్రతినిధి),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారాఆమె ప్రజల నుండి 30దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ26, పంచాయతీ శాఖ,విద్యాశాఖ సర్వే ల్యాండ్ రికార్డ్స్, దేవాదాయశాఖ ఒక్కొక్క దరఖాస్తు చొప్పున ఉన్నాయి.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరచారి,కలెక్టరేట్ సూపరిండెంట్ నాగలక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## -తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్‌డీలర్లు

చండూరు/గట్టుప్పల్,10ఏప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ అర్చన రెడ్డిని చండూరు పట్టణ రేషన్ డీలర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సైదులు, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొన్యాల వెంకటాచారి, పున్న సైదులు, అయితెగోని జగదీష్, తదితరులు పాల్గొన్నారు.